పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 6 సంచిక: 3 మార్చ్ 2018 వెల: 20/-

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

మీ సలహాలు, సందేహాలు,
ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

paighamehidayath.tk

విషయ సూచిక:

فہرستے مضامین:

ఖుర్‌ఆన్ సందేశం

సూర ఎ నూర్ 5

హదీస్ సందేశం

సంతృప్తి-దురాశ 9

ఆదర్శమూర్తి (స)

వ్యతిరేకతకు అవలంబించిన వివిధ ఎత్తుగడలు 13

నియమ నిబంధనలు

వజూ వేటి వల్ల భంగమవుతుంది? 16

ప్రత్యేక వ్యాసాలు

ముస్లిం సమాజంలో పుట్టే ఉపద్రవాలు, ధార్మిక విముఖత 21

ఈసాలే సవాబ్ 25

درسے خرآن

سورہ ا نور 32

درسے حدیث

کناعت و اسٹیگنا 35

درسے سیرت

مہاجر آریا کے مخلیف اندازے 39

مسئلے مسایل

وجو کین چیزے سے ٹوٹتا ہے؟ 42

خوسوسی مجامین

اومت مے پیدا ہونے والے فتنے کا بیان 46

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

01 ఖుర్‌ఆన్ సందేశం

సూరా ఎ నూర్

بسم الله الرحمن الرحيم

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

వన్‌కిహుల్ అయామా మిన్‌కుమ్ వస్సాలిహీన మిన్ ఇబాదికుమ్ వ ఇమాఇకుమ్ ఇయ్ యకూనూ ఫుకరాఅ యుగ్‌నిహిముల్లాహు మిన్ ఫజ్‌లిహీ వల్లాహు వాసిఉన్ అలీమ్

మీలో వివాహం కాకుండా ఉన్న స్త్రీ పురుషుల వివాహం చేయండి. అలాగే మంచి నడవడిక గల మీ బానిసల, బానిస స్త్రీల వివాహం కూడా జరిపించండి. ఒకవేళ వారు పేదవారై ఉంటే అల్లాహ్ తన అనుగ్రహంతో వారిని ధనవంతులుగా చేస్తాడు. అల్లాహ్ విశాల సంపన్నుడు, సమస్తమూ తెలిసినవాడు.

వల్ యస్‌తఅ్‌ఫిఫిల్లజీన లాయజిదూన నికాహన్ హత్తా యుగ్‌నియహుముల్లాహు మిన్ ఫజ్‌లిహీ వల్లజీన యబ్‌తగూనల్ కితాబ మిమ్మా మలకత్ ఐమానుకుమ్ ఫకాతిబూహుమ్ ఇన్ అలిమ్‌తుమ్ ఫీహిమ్ ఖైరవ్ వఆతూహుమ్ మిమ్ మాలిల్లాజీ ఆతాకుమ్ వలా తుక్రిహూ ఫతయాతికుమ్ అలల్ బిగాఇ ఇన్ అరద్‌న తహస్సునల్ లితబ్‌తగూ అరజల్ హయాతిద్ దునియా వ మయ్ యుక్రిహ్‌హున్న ఫిన్నల్లాహ మిమ్ బాది ఇక్రాహిహిన్న గఫూరుర్ రహీమ్

వివాహం చేసుకునే ఆర్థిక స్థోమత లేనివారు, అల్లాహ్ తన అనుగ్రహంతో తమకు స్థోమత ప్రసాదించేవరకూ శీల శుద్ధతను పాటించాలి. మీ బానిసలలో ఎవరయినా మీకేదైనా (సొమ్మును) ఇచ్చి, విడుదలకు సంబంధించి లిఖిత పూర్వక ఒప్పందం (ముకాతబత్) మీతో చేసుకోదలిస్తే - వారిలో మీకు మంచితనం కానవచ్చిన పక్షంలో - వారికి వ్రాతపత్రం వ్రాసి ఇవ్వండి. అల్లాహ్ మీకు ప్రసాదించిన ధనంలో నుంచి వారికీ కొంత ఇవ్వండి. మీ బానిస స్త్రీలు శీలవతులుగా ఉండగోరినప్పుడు, మీరు మీ ప్రాపంచిక జీవితపు స్వలాభాల కోసం వాళ్ళను వేశ్యావృత్తికై బలవంతపెట్టకండి. ఒకవేళ ఎవరయినా వారిని (ఆ నీచమైన పని కోసం) బలవంతం చేస్తే, ఆ బలాత్కారం తరువాత అల్లాహ్ (ఆ అభాగినులను) క్షమించేవాడు, కనికరించేవాడు.

మీలో వివాహం కాకుండా ఉన్న స్త్రీ పురుషుల వివాహం చేయండి...

మూలంలో 'అయామా' అన్న పదం వచ్చింది. ఇది "అయ్యిమ్"కు బహువచనం. భర్తలేని స్త్రీని అయ్యిమ్ అని అంటారు. పెళ్ళికాని స్త్రీలు, విడాకులు పొందిన స్త్రీలు అందరూ

కూడా "అయామా" భావపరిధిలోకి వస్తారు. అంతేకాదు, భార్యలేని పురుషునికి కూడా ఈ పదం వర్తిస్తుంది. సంరక్షకులను ఉద్దేశించి ఇలా ఆజ్ఞాపించబడింది. 'వివాహం చేయండి' అని చెప్పబడింది – 'చేసుకోండి' అని కాదు. దీన్నిబట్టి విదితమయ్యేదేమిటంటే స్త్రీ తన సంరక్షకుని (వలీ) అనుమతి లేకుండా తనంతట తాను నికాహ్ చేసుకోజాలదు. హదీసుల ద్వారా కూడా ఈ విషయం రూఢీ అవుతోంది.

అలాగే, పై ఆయతులోని 'ఆజ్ఞ'ను దృష్టిలో పెట్టుకొని వివహం (నికాహ్) చేసుకోవటం తప్పనిసరి (వాజిబ్) అని కొందరు ఈ ఆయతు ఆధారంగా వ్యాఖ్యానించారు. వివాహం చేసుకోవటం అభిలషనీయము (ముస్తహబ్) అని కొందరు పేర్కొన్నారు. అయితే పరిస్థితుల స్వరూపాన్ని బట్టి ఇది ఆయా వ్యక్తులకు వర్తిస్తుంది. కొందరి విషయంలో వివాహం సున్నతే ముఅక్కదా అయితే, మరికొందరి విషయంలో వివాహం తప్పనిసరి (వాజిబ్)గా పరిణమిస్తుంది. వివాహానికి పరిస్థితులు అనుకూలించని వారు వివాహం చేసుకోలేక పోయినంత మాత్రాన, అసలు పెళ్లీ గిళ్లీ అంతా అనవసరం అని కొట్టిపారేయటం మాత్రం సబబుకాదు. పైగా వివాహం అనే ఈ కట్టుబాటును తృణీకరించటం గర్హనీయం. ఎందుకంటే "నా సంప్రదాయం పట్ల వైముఖ్యం ప్రదర్శించే వాడు నా వాడు కాడు" అని మహా ప్రవక్త ముహమ్మద్ సల్లలల్లాహు అలైహి వసల్లమ్ వారు ప్రవచించారు.

(బుఖారీ; ముస్లిం)

అలాగే మంచి నడవడిక గల మీ బానిసల, బానిస స్త్రీల వివాహం కూడా జరిపించండి...

ఇక్కడ మంచి నడవడిక అంటే విశ్వాసం (ఈమాన్) అని అర్థం. వివాహం చేసుకొమ్మని యజమానులు తమ బానిసలపై, బానిసరాళ్ళపై ఒత్తిడి తీసుకురాగలరా? ఈ వషయంలో ద్వంద్వాభిప్రాయం ఉంది. 'ఒత్తిడి' సమంజసం కాదని కొంతమంది భావిస్తున్నారు. కాని వివాహం చేసుకోకపోవటం వల్ల పరిస్థితి విషమించే అవకాశం ఉందని అనిపించినప్పుడు ఒత్తిడి తీసుకురావడం ధర్మసమ్మతమే. అన్యధా సమ్మతం కాదు.

(ఐసరుత్తఫాసీర్)

ఒకవేళ వారు పేదవారై ఉంటే అల్లాహ్ తన అనుగ్రహంతో వారిని ధనవంతులుగా చేస్తాడు...

దీని భావం ఏమిటంటే కేవలం పేదరికం, ఆర్థిక ఇబ్బంది వివాహ మార్గంలో ప్రధాన అడ్డంకి కారాదు. బహుశా పెళ్ళయ్యాక అల్లాహ్ వారి ఆర్థిక ఇబ్బందుల్ని దూరం చేస్తాడేమో ! బహుశా వివాహానంతరం వారు సంపన్నులు అవుతారేమో!! ముగ్గురు వ్యక్తులకు అల్లాహ్ తప్పకుండా సహాయపడతాడని హదీసు ద్వారా తెలుస్తోంది. (అ) సౌశీల్యాన్ని పొందే ఉద్దేశంతో వివాహమాడిన వాడు, (ఆ) తన యజమానితో స్వేచ్ఛకు సంబంధించిన లిఖిత పూర్వకమైన ఒప్పందం (ముకాతబత్) చేసుకుని, దాన్ని నెరవేర్చటానికి చిత్తశుద్ధితో ప్రయత్నించేవాడు, (ఇ) దైవమార్గంలో పోరాడేవాడు.

(తిర్మిజీ)

వివాహం చేసుకునే ఆర్థిక స్థోమత లేనివారు, అల్లాహ్ తన అనుగ్రహంతో తమకు స్థోమత ప్రసాదించేవరకూ శీల శుద్ధతను పాటించాలి...

వివాహం చేసుకునేందుకు పరిస్థితులు అనుకూలించేంత వరకూ ఆత్మ నిగ్రహం కోసం నఫిల్ ఉపవాసాలు పాటించాలని హదీసులో

చెప్పబడింది. "ఓ నవయువకుల్లారా ! మీలో పెళ్ళి చేసుకునే శక్తి (స్థోమత) గలవారు పెళ్లి చేసుకోవాలి. ఎందుకంటే చూపుల్ని, మర్మాంగాలను కాపాడుకోవటానికి ఇది ఉత్తమం. ఒకవేళ నికాహ్ (పెళ్ళి) చేసుకునే స్థోమత లేని వాఉ (తరచూ) నఫిల్ ఉపవాసాలు పాటిస్తూ ఉండాలి. ఈ ఉపవాసాలు వారి లైంగిక కోరికల్ని అదుపులో ఉంచుతాయి"

(బుఖారీ)

మీ బానిసలలో ఎవరయినా మీకేదైనా (సొమ్మును) ఇచ్చి,...

స్వేచ్ఛ కోసం తన యజమానితో వ్రాతపూర్వక ఒప్పందం చేసుకున్న బానిసను 'ముకాతబ్'గా వ్యవహరిస్తారు. అంటే "ఇంత పైకం చెల్లించి విడుదల పొందుతాను" అన్న షరతు ఆ ఒప్పందంలో లిఖించబడి ఉంటుంది. బానిస ఈ రకమయిన ప్రతిపాదనను తెచ్చినప్పుడు యజమాని అతని ప్రవర్తనను పరికించాలి. అతను తన ప్రతిపాదనలో చిత్తశుద్ధి గలవాడుగా కనిపిస్తే అతన్ని ప్రోత్సహించాలి. ఆ పైకాన్ని అనతు కష్టపడి సంపాదించి, వాయిదాల పద్ధతిపై చెల్లించటంలో పూర్తి సహకారాన్ని అందజేయాలి. ఎందుకంటే ఇస్లాం సాధ్యమైనంత వరకూ బానిసత్వ వ్యవస్థను నిర్మూలించగోరుతుంది. బానిసను విడుదల చేయటాన్ని చాలా గొప్ప పుణ్యకార్యంగా పేర్కొంది. కాకపోతే బానిస తన మాటకు కట్టుబడి ఉంటాడా? లేదా? అన్నది యజమాని అంచనా వేసుకోవాలి. యజమానులు తమ ముకాతబ్ బానిసల విడుదలను ప్రోత్సహించటాన్ని కొంతమంది పండితులు వాజిబ్ (తప్పనిసరి)గా భావించారు. మరికొందరు ఆ విధానాన్ని అభిలషణీయమైనదిగా (ముస్తహబ్‌గా) పరిగణించారు.

అల్లాహ్ మీకు ప్రసాదించిన ధనంలో నుంచి వారికే కొంత ఇవ్వండి...

బానిసలపై ఇస్లాం చూపిన ఔదార్యానికి ఈ వాక్యం ఒక ప్రబల నిదర్శనం. బానిస తన యజమానితో ఒప్పందం (ముకాతబత్) చేసుకుని వాయిదాల పద్ధతిలో ఆ సొమ్మును చెల్లించటానికి తీవ్రంగా కృషిచేస్తున్నప్పుడు, యజమాని వేడుక చూస్తూ కూర్చోకూడదు. బానిస శ్రమను చూసి వికటాట్టహాసం చేయకూడదు. పైగా ఆ ముకాతబ్ బానిస పట్ల కొంత సడలింపుల వైఖరిని అవలంభించాలి. చేతనైతే, దేవుడు తమకు ప్రసాదించిన సొమ్ములో కొంతభాగం బానిసకు ఆర్థిక సహాయంగా అందజేసి అతను, ఆ పైకాన్ని చెల్లించటంలో చేయూతనివ్వాలి. దేవుడు మీకు సిరిసంపదల్ని ప్రసాదించి మీపై కనికరించాడు. కనుక మీరు కూడా ఈ దయనీయవర్గం పై జాలిచూపండి అని అల్లాహ్ ఉపదేశిస్తున్నాడు. అందుకే ఆ పరమ ప్రభువు సూర ఎ తౌబా 60వ వచనములో జకాత్‌కు సమభంధించిన 8 పద్దుల్లో మెడలను విడిపించటాన్ని కూడా చేర్చాడు. "మెడలను విడిపించడం" అంటే బానిసలను కట్టుబానిసత్వం నుంచి విముక్తి కల్పించటం అని అర్థం. ఈ బృహత్తర కార్యం కోసం కూడా జకాత్ సొమ్మును చెల్లించవచ్చు.

మీ బానిస స్త్రీలు శీలవతులుగా ఉండగోరినప్పుడు...

50. అజ్ఞాన కాలంలో (ఇస్లాంకు పూర్వం) ప్రజలు తమ ఆధీనంలో వున్న బానిస యువతులను వేశ్యావృత్తికై పురమాయించి, డబ్బు సంపాదించేవారు. పాపం ఆ అబలలకు ఈ పాడుపని ఇష్టం లేకపోయినా చచ్చినట్టు చేసి ఆ కళంకాన్ని, అవమానాన్ని మోయవలసి వచ్చేది. అయితే పవిత్ర జీవితం గడపగోరే బానిసరాళ్ళపై

ఈ మేరకు ఒత్తిడి తీసుకురాకూడదని ఇస్లాం హెచ్చరించింది. అంటే వారు ఇష్టపూర్వకంగా వ్యభిచారం చేయదలిస్తే అట్టి పరిస్థితిలో చేయించవచ్చని దీని భావం ఎంతమాత్రం కాదు. పైగా చెడు అలవాట్లు ఉన్న బానిసరాళ్ళ దుద్దుబాటు కోసం ప్రయత్నించాలని హదీసుల ద్వారా రూఢీ అవుతోంది. అసలు వ్యభిచారం అనేదే పరమ నీచ కార్యం. ఆ నీచకార్యం ద్వారా సొమ్ము చేసుకోవటం మరింత పాపం. అందులోనూ బలవంతంగా బానిసరాళ్ళతో ఆ పాడు వని చేయించటం మరింత నికృష్టమైన, పరమ జుగుప్సాకరమైన చేష్టగా పరిగణించబడుతుంది.

ఒకవేళ ఎవరయినా వారిని (ఆ నీచమైన పని కోసం) బలవంతం చేస్తే....

ఏ యజమాని అయినా తన దగ్గరవున్న బానిసరాళ్ళతో ఈ నీతిమాలిన వనిని చేయిస్తే ఆ పాపమంతా యజమాని నెత్తిన వడుతుంది. ఎందుకంటే ఇక్కడ బలాత్కారానికి ఒడిగట్టినవాడు యజమానే. మహనీయ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ప్రభోదించారు: "నా అనుచర సమాజం వల్ల జరిగే పొరపాట్లు, మరపువల్ల జరిగే తప్పులు, బలవంతంగా చేయించబడే పనులు మన్నించబడతాయి".

(ఇబ్నె మాజహ్)

Form - 4
Statement about Ownership of
Paigham e Hidayath

Place of Publication:

Periodicity of its publication: Monthly

Printer's Name: Mohd Abdul Qavi
Citizenship: Indian
Address: 17-1-391/M/13, Khajabagh, Saidabad, Hyderabad-59

Publisher's Name: Mohd Abdul Qavi
Citizenship: Indian
Address: 17-1-391/2, Khajabagh, Saidabad Colony, Hyderabad-59

Editor's Name: Omar Farooq
Citizenship: Indian
Address: 17-1-391/2k/11, Near Padmavathi college, Saidabad, Hyderabad-59

Name & Address of individuals who own the Newspaper: Mohd Abdul Qavi, 17-1-391/M/13, Khajabagh, Saidabad, Hyderabad-59

I, Mohd Abdul Qavi here by declare that the particulars given above are true to the best of my knowledge.

Sd/- Mohammed Abdul Qavi

Dt.: 07-03-2018

హదీస్ సందేశం

02

సంతృప్తి-దురాశ

సంతృప్తి మానవుణ్ని దైవప్రేమకు పాత్రునిగా చేస్తుంది. సంతృప్తి హృదయం గల మనిషి ఈ ప్రపంచంలో కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటాడు. సంతృప్తి అతని మనసులోని అసంతృప్తిని, అసహనాన్ని, కాఠిన్యాన్ని దూరం చేస్తుంది. 'సంతృప్తి' అంటే, తనకు లభించిన దానితో తృప్తి చెందడం, ఇంకా కావాలన్న దురాశకు లోనుకాకపోవడం అని అర్థం.

అల్లాహ్ ఎవరికైతే ఈ సంతృప్తి అన్న సంపదను ప్రసాదిస్తాడో అతనికి నిస్సందేహంగా మహాభాగ్యం లభించినట్లే.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అమ్ర్ రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారు:

"ఇస్లాం అనే వాస్తవ భాగ్యం లభించినవాడు మరియు పరియు పరిమితంగానే ఉపాధి లభించినప్పుడు అల్లాహ్ అతనికి ఆ పరిమిత (కొద్దిపాటి) ఉపాధిపైనే తృప్తిపొందేలా చేసినవాడు సాఫల్యం పొందినట్లే".

(ముస్లిం)

సంగ్రహణం:

ఒక దాసునికి ఈమాన్ భాగ్యం ప్రాప్తమై, దాంతోపాటు ఈ ప్రపంచంలో జీవనం గడపడానికి అవసరమైన పరిమిత వస్తుసామాగ్రి కూడా లభించి, దైవం అతనికి తనకు లభించిన దాంతోనే సంతృప్తిపడే మనసును ప్రసాదిస్తే, ఇక అతని జీవితం శుభకరమైన, సంతోషాల జీవితమేనని చెప్పవచ్చు. ఈ ఆత్మ సంతృప్తి కారణంగా అతడి పేదరిక జీవితం అష్టైశ్వర్యాలు గల సంపన్నుడి జీవితంకన్నా ఉన్నంతగా, మధురంగా సాగిపోతుంది.

ఒక మనిషి దగ్గర ఎన్నో ధనరాశులున్నప్పటికీ, అతని మనసులో ఇంకా కావాలన్న ఆశ ఉన్నట్లయితే అతడు మరింత కూడబెట్టాలన్న దురాశలో పడినట్లయితే, అతని వద్ద ఎంత సంపద ఉన్నా ఆత్మ సంతృప్తి మాత్రం కరువైపోతుంది.

దీనికి భిన్నంగా ఒక వ్యక్తి వద్ద కేవలం బ్రతకడానికి మాత్రమే సరిపడ కొద్దిపాటి సామాగ్రే ఉన్నప్పటికీ, అతను దాంతోనే సంతృప్తి చెందినట్లయితే, అతను పేదరికంలో మగ్గుతున్నప్పటికీ హృదయసంపన్నుడిగా తృప్తికరమైన సంపన్న జీవితం గడుపుతాడు. అతని జీవితం ఎంతో ప్రశాంతంగా, సంతృప్తితో గడిచిపోతుంది. ఈ యదార్థాన్నే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మరో హదీసులో ఇలా వివరించారు....

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారు ఉల్లేఖించారు:

"సంపన్నత అనేది సంపద, సామాగ్రి ద్వారా

లభించదు. అసలు సంపన్నత హృదయ సంపన్నతే".

(బుఖారీ)

ఒకరోజు దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తనతో ఇలా సెలవిచ్చారని హాజ్రత్ అబూజర్ గిఫారీ రజియల్లాహు అన్హు వారు చెప్పారు:

"అబూజర్! సంపద బాగా పెరిగిపోవడమే సంపన్నత అని అనుకుంటున్నావా?".

అప్పుడు నేను, "అవును దైవప్రవక్తా!" (అలాగే అనుకుంటాము కదా!) అని బదులిచ్చాను.

"సంపద తరిగిపోవడమే పేదరికం అని భావిస్తున్నావా?" అని మళ్ళీ అడిగారు.

"అవును దైవ ప్రవక్తా!" (అలాగే భావిస్తాం) అన్నాను నేను.

ఈ విషయం ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మూడుసార్లు అడిగిన తరువాత ఇలా సెలవిచ్చారు:

"అసలు సంపన్నత హృదయంలో ఉంటుంది. అసలు పేదరికం కూడా హృదయంలోనే ఉంటుంది."

(తిబ్రాని)

సంగ్రహణం:

నిజానికి సంపన్నత, పేదరికం, కలిమిలేముల సంబంధం ధనరాసుల కంటే ఎక్కువగా హృదయంతోనే ముడిపడి ఉంటుంది. ఒకవేళ హృదయంలో శాంతి సంతృప్తులున్నట్లయితే ధనసంపదలు లేకపోయినా అతడు సంతోషంగా ఉంటాడు. మనసులో గనక అత్యాశ, పేరాశలు ఉన్నట్లయితే అతనివద్ద ధనరాశులున్నప్పటికీ అతడికి శాంతి సంతృప్తులు ప్రాప్తం కావు. అత్యాశ కారణంగా అతనెప్పుడూ అశాంతిగా, ఆందోళనగానే గడపవలసి ఉంటుంది.

షేఖ్ సాదీ రహ్మతుల్లాహి అలైహ్ ఇలా అంటున్నారు: 'తవంగరీ బదిలస్త్ నకె మాల్' (ఐశ్వర్యం హృదయానికి సంబంధించింది. ధనం వల్ల వచ్చేది కాదు).

హాజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు వారిలా ఉల్లేఖించారు:

"అన్సార్ ప్రజల్లో కొంతమంది ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని ఏదో అడిగారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు వారడిగింది ఇచ్చేశారు. అయినా (వారు తృప్తిచెందక) వారు మళ్ళీ అడిగారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు వారికి మళ్ళీ ప్రసాదించారు. చివరికి ఆయన వద్ద ఉన్నదంతా అయిపోయింది. ఏమీ మిగల్లేదు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అన్సార్‌లతో ఇలా అన్నారు:

వినండి! నా దగ్గర ఉన్న ధనసంపదను గాని, బయటి నుండి వచ్చినది గాని మీకు కాకుండా మిగిల్చి దాన్ని నావద్ద పోగుచేయను. (మీకే ఇస్తూ ఉంటాను. కాని ఇలా కొసరి కొసరి అడిగి తీసుకోవడం వల్ల సంపన్నత, సుఖసంతోషాలు, ప్రాప్తం కావని మాత్రం తెలుసుకోండి. అల్లాహ్ శాసనం ఏమిటంటే) ఎవరైతే, ఇతరుల ముందు చేయిజాచి అడుక్కునే దుస్థితి రాకూడదని కోరుకుంటాడో, అలాంటివాడికి అల్లాహ్ సహాయం చేస్తాడు. అడుక్కునే దుస్థితి నుండి అతణ్ణి కాపాడుతాడు. మరైవరైతే, మానవుల ముందు తన పేదరికం బహిర్గతం కాకూడదని కోరుకుంటాడో, అంటే, తనను తాను మానవుల ముందు అగత్యపరుడిగా, వారికి విధేయుడిగా కావాలని కోరుకోడో, అలాంటి వానికి అల్లాహ్,

వారి అవసరమే లేకుండా చేస్తాడు.

ఎవరైతే ఏదైనా గడ్డు పరిస్థితిలో గుండెను బిటవ్వ చేసుకొని సహనం వహిస్తాడో, అతనికి అల్లాహ్ సహన భాగ్యాన్ని ప్రసాదిస్తాడు. (సహనం వాస్తవికత అతనికి ప్రాప్తమవ్వతుంది). ఏ దాసుడికీ సహనం కంటే గొప్ప భాగ్యం ప్రాప్తం కాలేదు".

(అబూదావూద్)

సంగ్రహణం:

ఈ హదీసు నేర్పే గుణపాఠం ఏమిటంటే, ఒక మనిషి ఇతరుల ముందు చేయిచాచి దీనంగా అర్థించకూడదని, ఎన్ని కష్టాలొచ్చినా, నష్టాలొచ్చినా నిబ్బరంగా నిలబడాలని భావించినట్లయితే, అతను తన శక్తి మేరకు ఆ విధంగా రూపొందడానికి ప్రయత్నించాలి. అతడు తన అభిలాషపై స్థిరంగా నిలిచినట్లయితే, అల్లాహ్ అతనికి నంవూర్నంగా నహకరిస్తాడు. అతడనుకున్నవన్నీ అతనికి ప్రాప్తిస్తాయి.

హదీసు చివరిలో, "సహనం కంటే గొప్ప భాగ్యం ఎవరికీ ప్రాప్తం కాలేదు" అని చెప్పడం జరిగింది. అంటే సహనం అన్నది అల్లాహ్ తఆలా యొక్క ప్రత్యేక ప్రాముఖ్యం గల మహదానుగ్రహ స్థితి' అన్నమాట. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ ఆయత్ "వస్తఈనూ బిస్సబ్రి వస్సలాహ్" లో నహనమును నమాజు కంటే ముందు పేర్కొనడం జరిగింది.

హకీం బిన్ హిజాం రజియల్లాహు అన్హు వారు ఇలా ఉల్లేఖించారు:

ఒకసారి నేను ద్దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని కొంత ఫైకం అడిగాను. ఆయన ఇచ్చేశారు. నేను మళ్ళీ అడిగాను, ఆయన మళ్ళీ ఇచ్చారు. తరువాత ఆయన నాకు హితవ్వచేస్తూ ఇలా సెలవిచ్చారు:

"హకీం ! ఈ ధనం అందరికీ పసంద్దైన తీపి వస్తువ్వ. ఎవరైతే దీన్ని అత్యాశకు పోకుండా, మనోతృప్తితో స్వీకరిస్తే ఇందులో శుభం ఉంటుంది. మరెవరైతే మనసులో అత్యాశ ఉంచుకుని తీసుకుంటాడో అతనికి ఇందులో శుభం ఉండదు. "ఆకలి వ్యాధి కలిగిన రోగి పరిస్థితిలా ఉంటుంది అతడి పరిస్థితి. ఎంత తిన్నా అతడి ఆకలి తీరేదే కాదు.

అంతేకాదు, పై చేయి కిందిచేయి కంటే ఎప్పుడూ మేల్కొనదే. (అంటే ఇచ్చేవాని స్థానం ఎప్పుడూ గొప్పదే. చేయిచాచి అడుక్కోవడం నిస్సందేహంగా దుస్థితే. అందుకని సాధ్యమైనంత వరకు ఒకరి ముందు అర్థించకుండా ఉండేలా చూసుకోవాలి).

హకీం బిన్ హిజామ్ ఇలా అంటున్నారు: ద్దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఈ హితవ్వ విని) "ద్దైవ ప్రవక్తా ! మిమ్మల్ని సత్య ప్రవక్తగా పంపిన ఆ పవిత్ర శక్తి సాక్షిగా చెబుతున్నాను. ఇకముందు ఎప్పుడూ బొందిలో ప్రాణమున్నంత వరకు ఎవరి వద్దా ఏమీ తీసుకోను" అన్నాను నేను.

(బుఖారీ; ముస్లిం)

సంగ్రహణం:

ఇదే హదీసు సహీ బుఖారీలోని ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది: "హకీం బిన్ హిజామ్ ద్దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో చేసిన వాగ్దానానికి ఎంతగా కట్టుబడి ఉన్నారంటే, ప్రవక్త తదనంతరం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్, హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజియల్లాహు అన్హుమా తమ పాలనా కాలంలో (అందరికీ పెన్షన్‌లు ఇస్తున్న క్రమంలో) ఆయన్ని కూడా పిలిచి, పెన్‌షన్ గాని, కానుక గాని తీసుకోమని ఎంతగా బతిమాలినా ఆయన తీసుకోలేదు".

ఫత్‌హుల్ బారీలో హాఫిజ్ ఇబ్నె హజర్ అస్‌కలానీ రహ్మతుల్లాహి అలైహ్ వారు ముస్నదే ఇస్‌హాఖ్ ఇబ్నె రాహ్‌వై ఆధారంగా ఇలా ఉల్లేఖించారు: ''హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ ముఆవియా రజియల్లాహు అన్‌హుమాల పాలన కాలంలో, వృద్ధాప్య దశలో కూడా ఆయన ఎలాంటి పెన్షన్ గాని, కానుక గాని స్వీకరించలేదు. చివరికి హజ్రత్ ముఆవియా రజియల్లాహు అన్‌హు గారి కాలంలో నూట ఇరవై ఏళ్ళ వృద్ధాప్యంలో ఆయన తనువు చాలించారు.''

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అమ్ర్ రజియల్లాహు అన్‌హు వారు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఒకరోజు తమ ప్రసంగంలో ఇలా సెలవిచ్చారు:

"అత్యాశ, లోభత్వాలకు దూరంగా ఉండండి. ఎందుకంటే, మీకు పూర్వ సమాజాలు ఈ అత్యాశ కారణంగానే నాశనమై పోయ్యాయి. ఆ అత్యాశే వారిని పిసినారితనాన్ని అవలంబించమని ప్రోత్సహిస్తే వారు దాన్ని అవలంబించారు. అదే, వారిని సంబంధాలు తెంచుకొమ్మని పురిగొల్పితే (అంటే బంధుత్వ హక్కులు కొల్లగొట్టమంటే) వారు తమ సంబంధాలను తెంచుకున్నారు. అదే, వారిని దుర్మార్గాలు చేయమని ఆదేశిస్తే వారు దౌర్జన్యాలకు పాల్పడ్డారు."

(అబూదావూద్)

సంగ్రహణం:

ఈ అత్యాశ, దురాశ అన్నవి కేవలం దుర్గుణాలు మాత్రమే కావు, వీటి కారణంగా మానవ సమాజంలో మరెన్నో భయంకరమైన చెడులు, దుర్మార్గాలు ప్రబలుతాయి. ఇవి జాతులకు జాతులనే సర్వనాశనం చేసివేస్తాయి. కనుక ఈ భయంకర, వినాశకర దుర్గుణాల నుండి విశ్వాసులు తమ హృదయాన్ని, మేధను సురక్షితంగా, పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉంది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు సెలవిస్తుండగా తాను విన్నట్లు హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారు తెలియజేశారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా అన్నారు:

"మానవుడిలో ఉండే అన్నిటికన్నా చెడ్డ గుణం, లోలోనే క్రుంగదీసే అత్యాశ మరియు భయభీతిని పురిగొలిపే పిరికితనం."

(అబూదావూద్)

సంగ్రహణం:

అత్యాశపరుడు ఎప్పుడూ, నా దగ్గర అది లేదు, ఇది లేదని, ఫలానా వాడిదగ్గర అది, ఇదీ అన్నీ ఉన్నాయని లోలోన్నే కుళ్ళుకుంటూ, మధనపడుతుంటాడు. అదేవిధంగా పిరికివాడు, అయిందానికీ, కానిదానికీ భయపడుతూ ఉంటాడు. నిశ్చింతగా శ్వాసపీల్చే భాగ్యం ఏదీ ప్రాప్తం కాదు. ప్రతిదానికీ భీతిల్లుతూ 'అనీజీ'గా కాలం గడుపుతాడు. అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్, మానవ హృదయం లోని ఈ రెండు స్థితులు అతి నీచమైన పరిస్థితులుగా అభివర్ణించారు.

మీ సంవత్సరపు చందా మా బ్యాంక్ అకౌంట్‌లో జమచేయగలరు...

మా

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

03

వివిధ ఎత్తుగడలు

4. నాలుగవ రకం ఎత్తుగడ:

నచ్చజెప్పే మార్గం (సావెూపాయం). బహుదైవారాధకులు, ఇస్లామ్ మరియు అజ్ఞానం రెండూ, మధ్యలో ఎక్కడో ఒకచోట పరస్పరం కలుసుకునేటట్లు పన్నాగం పన్నడం అన్నమాట. అంటే ఇచ్చిపుచ్చుకునే మార్గం అవలంబించడం వలన బహుదైవారాధకులు వారి నమ్మకాలను కొన్నింటిని వదిలివేయడం; దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ బహుదైవారాధకుల కొన్ని ఆచారాలను అవలంబించడం అన్నమాట. దివ్యఖుర్ఆన్ దీని గురించి ఇలా సెలవిస్తోంది:

"వద్దూ లౌ తుద్హినూ ఫయుద్హినూన్"

మీరు కొంత వంగితే వారు కూడా కొంత వంగిపోవాలని చూస్తున్నారు.

(68; 9)

ఇబ్నె జరీర్ మరియు తబ్రానీల ఓ ఉల్లేఖనం ప్రకారం, బహుదైవారాధకులు దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఎదుట, ఓ సంవత్సరం ఆయన వారి ఆరాధ్య దైవాలను పూజించాలని, మరో సంవత్సరం బహుదైవారాధకులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి దైవం అల్లాహ్‌ను పూజిస్తారని ప్రతిపాదనను ఉంచారు. అబ్ద్ బిన్ హుమైద్ ఉ ల్లేఖనం ఒకటి ఇలా ఉంది: "బహుదైవారాధకులు (దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారితో) మీరు మా ఆరాధ్య దైవాలను స్వీకరిస్తే మేము కూడా మీ దైవాన్ని ఆరాధిస్తాము" అని పలికేవారు.

ఇబ్నె ఇస్‌హాఖ్ కథనం ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కాబా గృహ ప్రదక్షిణ చేస్తున్నారు. ఆ సమయంలో అస్వద్ బిన్ ముత్తలిబ్ బిన్ అస్వద్ బిన్ అబ్దుల్ ఉజ్జా, వలీద్ బిన్ ముగీరా, ఉమయ్యా బిన్ ఖల్ఫ్ మరియు ఆస్ బిన్ వాయిల్ సహ్మీ కలసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి ఎదురుగా వచ్చారు. వీరంతా వారి జాతికి పెద్దమనుషులు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తో "ఓ ముహమ్మద్ ! రండి, మీరు ఆరాధించే దైవాన్ని మేము ఆరాధిస్తాము. మేము ఆరాధించే దైవాలను మీరు కూడా పూజించాలి. ఇలా ఈ కార్యంలో మీరు మేము ఏకం అవుదాం. ఇప్పుడు మీ ఆరాధ్యదు మా ఆరాధ్యదైవాలకంటే మెరుగైన వాడు అయితే ఆయన్నుండి మేము మా వాటా పొందుతాము. ఒకవేళ మా దైవాలు మీ దైవం కంటే మెరుగైతే మీరు కూడా మీ వాటాను పొందవచ్చు." అని అధిక ప్రేలాపనలు చేశారు. దీనికి అల్లాహ్ "కుల్ యా అయ్యుహల్ కాఫిరూన్" పూర్తి సూరాను అవతరింపజేశాడు. ఇందులో, మీరు పూజించే వాటిని నేనెన్నటికీ పూజించలేను అని ప్రకటించడం జరిగింది. ఈ నిర్ణయాత్మక సమాధానంతో వారి ఈ ఎత్తుగడ పూర్తిగా భగ్నం అయిపోయింది. ఉ

ల్లేఖనాల్లో గల భేదానికిగల కారణం, ఈ ప్రయత్నం మాటిమాటికి జరిగి ఉండడం వల్లనే.

5. హింసాదౌర్జన్యాలు:

దైవ దౌత్యపు నాల్గవ సంవత్సరం ఇస్లామీయ సందేశప్రచారం బహిర్గతమై నలువైపుల మారుమ్రోగుతున్న తరుణంలో, బహుదైవారాధకులు దాన్ని అణచివేయడానికి చేబట్టిన ఎత్తుగడలు, కుతంత్రాలను గురించి పైన చెప్పడం జరిగింది. ఇవన్నీ సమయానుసారం కొనసాగుతూ పోయాయి. వారాలు, నెలలు గడచిపోయినా అంతకుతప్ప అడుగు ముందుకు వేయలేదు. ఇంకా దౌర్జన్యాన్ని, ఒత్తిడిని ప్రారంభించలేదు. అయితే వారి ఈ ఎత్తుగడలేవీ ఇస్లామీయ ధర్మప్రచారానికి అడ్డుకట్టవేయడంలో విఫలమౌతూ ఉన్న కారణంగా అందరూ తిరిగి ఓ చోట సమావేశమయ్యారు. ఇరవైఐదు మంది ఖురైషీ సర్దారుల ఓ కమిటీ ఎన్నుకోబడింది. దీనికి అధ్యక్షుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ పినతండ్రి అబూ లహబ్. ఈ కమిటీ పరస్పర అవగాహనతో బాగా ఆలోచించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ మరియు ఆయన సహాబా (అనుచరగణం)కు వ్యతిరేకంగా ఓ తిరుగులేని తీర్మానాన్ని మంజూరు చేసింది. ఈ తీర్మానం ప్రకారం, ఇస్లామ్ ధర్మాన్ని వ్యతిరేకించడానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని బంధించడం, ఇస్లాం ధర్మం స్వీకరిస్తున్న వారిని రకరకాలుగా హింసించి వారిపై దౌర్జన్యం చేయడంలో ఎలాంటి లోటునూ రానివ్వకుండా చూడడం.

బహుదైవారాధకులు ఈ తీరామనాన్ని ఆమోదించి దాన్ని అమలు చేయడానికి గట్టి నిర్ణయం చేసుకున్నారు. ముస్లింలు, ముఖ్యంగా బలహీన ముస్లింల విషయంలో ఈ పని చాలా తేలికైనది. అయితే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి విషయంలో మాత్రం పెద్ద చిక్కులు వచ్చిపడతాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు వ్యక్తిగతంగా గౌరవనీయులు, మూర్తిమత్వంగలవారు. మిత్రులు, శత్రువులు సైతం ఆయన్ను గౌరవించేవారు. అలాంటి వ్యక్తికి ఎవరు ఎదురుబడ్డప్పటికీ అతడు ఆయన్ను గౌరవ దృష్టితోనే పలుకరించేవాడు. ఓ పిచ్చివాడే లేదా నీచుడే ఆయన ఎడల నీచంగా ప్రవర్తించగలడు. ఈ వ్యక్తిగత ఔన్నత్యమే కాకుండా ఆయనకు అబూతాలిబ్ అండదండలు కూడా ఉన్నాయి. అబూ తాలిబ్‌కు వ్యక్తిగత మరియు సమాజంలో వున్న పలుకుబడి కారణంగా, ఏ ఒక్కడూ ఆయన మాటకు ఎదురుచెప్పడం లేదా ఆయన కుటుంబ విషయాల్లో తలదూర్చే ధైర్యం చేయలేకపోయేవాడు. ఇలాంటి పరిస్థితి ఖురైష్‌ను పెద్ద చిక్కుల్లో పడవేసింది. అయితే ఏ సందేశమైతే వారి ధార్మిక పెత్తనాన్ని, ప్రాపంచిక నాయకత్వాన్ని కూకటి వ్రేళ్ళతో పెకలించబోతోందో, ఆ సందేశప్రచారం ఎడల ఎలా ఉపేక్ష చూపడం అన్నది కూడా ఓ గొప్ప ప్రశ్నే. ఎట్టకేలకు బహుదైవారాధకులు అబూ లహబ్ నాయకత్వంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ మరియు ముస్లింలపై హింసా దౌర్జన్యాల పరంపరను ప్రారంభించారు. నిజానికి, ఖురైషులు ఈ విధానాన్ని ఆలోచించకపూర్వం నుండే అబూ లహబ్ వైఖరి మాత్రం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఎడల అంత కఠినంగానే ఉంటూ వచ్చింది. అతను బనీ హాషిమ్ సమావేశమైనప్పుడు చేసిన నిర్వాకం, ఆ తరువాత సఫా కొండపై ప్రవర్తించిన తీరు గురించి మనం వెనుకటి పుటల్లో చదువుకున్నదే. కొన్ని ఉల్లేఖనాల్లో సఫా కొండపై అతను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ను కొట్టడానికి ఓ రాయిని కూడా చేతిలోకి తీసుకున్నట్లు ఉంది.

దైవదౌత్యానికి పూర్వం అబూ లహబ్ ఇద్దరు కుమారులు 'ఉత్బా' మరియు 'షైబా'ల వివాహం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఇద్దరు కుమార్తెలు 'రుకయ్యా' మరియు 'ఉమ్మె కుల్సూమ్' తో జరిగి ఉంది. అయితే దైవదౌత్య పదవి లభించాక అతను ఎంతో కఠినంగా ప్రవర్తిస్తూ వారిద్దరికి తలాక్ (విడాకులు) ఇప్పించాడు.

అలాగే, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి రెండవ కుమారుడు అబ్దుల్లాహ్ చనిపోయినప్పుడు అబూ లహబ్ ఎంతో సంబరపడిపోతూ తన మిత్రుల దగ్గరకు పరుగెత్తుకు వెళ్ళి, "ముహమ్మద్ 'అబ్తర్' (వంశహీనుడు) అయిపోయాడని" శుభవార్తనందించాడు.

హజ్ కాలంలో అబూ లహబ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ సందేశాన్ని ఖండించడానికి ఆయన వెనుకాల సంతల్లో జరిగే సమావేశాల్లోనికి వెళ్ళేవాడు అన్నయిజ విషయం మనకు తెలిసిందే. తారిక్ బిన్ అబ్దుల్లాహ్ ముహారబీ ఉల్లేఖనం ద్వారా తెలిసేదేమిటంటే, ఇతను కేవలం ఆయన్ను ఖండించడం మట్టుకే సరిపెట్టుకునే వాడుకాదు, రాళ్ళు కూడా విసిరేవాడు, ఆ రాళ్ళు విసరడం వల్ల ఆయన మడిమలు రక్తసిక్తమైపోయేవి.

అబూ లహబ్ భార్య 'ఉమ్మె జమీల్' ఆమెను 'ఉర్వా'గా కూడా పిలుస్తారు. ఈమె హరబ్ బిన్ ఉమయ్యా కుమార్తె మరియు అబూ సుఫ్యాన్ సోదరి కూడా. ఆమె కూడా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఎడలగల శతృత్వంలో తన భర్తకు ఏమీ తీసిపోలేదు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ నడిచే బాటలో, గుమ్మం ముందు రాత్రిపూట చీకటిలో ముళ్ళను పరిచేది. దుర్భాషలాడేది. తన నాలుకకు కళ్ళెం లేకుండా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గురించి దుష్ప్రచారం చేసేది. ఆయనను తిట్టి శాపనార్థాలు పెట్టడం నిందలు, అపవాదులు వేయడం, ఆయనకు వ్యతిరేకంగా విషాన్ని వెదజల్లడం, భయంకర యుద్ధ వాతావరణాన్ని సృష్టించడం ఆమె పనిగా పెట్టుకుంది. అందుకని దివ్యఖుర్ఆన్ ఆమెను 'హమ్మాలతల్ హతబ్' (కట్టెలు మోసేది) అనే ఖితాబునిచ్చింది.

దివ్య ఖుర్ఆన్‌లో తన భర్త అభిశంసన అవతరించిందన్న విషయం తెలుసుకోగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్‌ను వెదుకుతూ బయలుదేరింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ దైవగృహమైన కాబా దగ్గర మస్జిదే హరామ్‌లో కూర్చుని ఉన్నారు. ఆయన ప్రక్కన అబూ బక్ర్ రజియల్లాహు అన్‌హు కూడా ఉన్నారు. కంకర రాళ్ళు ఆమె పిడికిట ఉన్నాయి. ముందుకు రాగానే దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఒక్కరే అగుపడకుండా అల్లాహ్ ఆమె దృష్టిని పోగొట్టాడు. కేవలం ఒక్క అబూబకర్ నే చూడగలిగింది. ఆయన ముందుకు రాగానే, 'అబూ బకర్ ! నీ మిత్రుడెక్కడా? నన్ను తూలనాడుతున్నాడని నాకు తెలిసింది. అతనే గనక నాకు కనబడితే అతని ముఖంపై ఈ కంకరరాళ్ళు విసిరికొడ్తా, నేను కూడా పద్యాలు చెప్పగలను" అని చెబుతూ ఇలా కవిత్వం చెప్పనారంభించింది. "మేము 'ముజమ్మమ్' ను ధిక్కరించాము, అతని ఆదేశాన్ని ఉల్లంఘించాము, అతని ధర్మాన్ని అసహ్యదృష్టితో చూశాము, దాన్ని వదిలిపెట్టాము".

ఇలా చేసిన తరువాత వనక్కు మరలి వెళ్ళిపోయింది. అబూ బకర్ రజియల్లాహు అన్‌హు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్‌తో, "ప్రవక్తా ! ఆమె మిమ్మల్ని చూడలేదా" అని అడిగారు. "లేదు, ఆమె నన్ను చూడలేదు. అల్లాహ్ ఆమెను గ్రుడ్డిదానిగా చేశాడు" అని సమాధాన మిచ్చారు.

అబూబకర్ బజ్జర్ కూడా ఈ సంఘటనను ఉల్లేఖించడం జరిగింది. ఆ ఉల్లేఖనంలో అదనంగా ఈ పదాలు కూడా ఉన్నాయి.

నియమ నిబంధనలు

04 వజూ వేటివల్ల భంగమవ్వుతుంది?

1. మలమూత్ర విసర్జన మార్గముల నుండి ఏదైనా బైటికి వచ్చినప్పుడు:

మలమూత్ర విసర్జన మార్గాల నుండి ఏదైనా బైటికి వచ్చినప్పుడు వజూ భంగమైపోతుంది. ముత్ర విసర్జన మార్గము నుండి 7 పదార్థాలు బైటికి వస్తాయి. మూత్రము, మజీ, వదీ, మనీ, హైజ్, నిఫాస్, ఇస్తెహాజహ్. మల విసర్జన మార్గము నుండి 3 పదార్థాలు బైటికి వస్తాయి. మలము, గాలి (అపానవాయువు), పురుగు.

ఈ పది వాటిలో ఏది వచ్చినా వజూ భంగం అయిపోతుంది. అయితే మనీ, హైజ్ మరియు నిఫాస్ వచ్చినప్పుడు వజూతోపాటు గుసుల్ కూడా భంగమైపోతుంది.

మలమూత్ర విసర్జన కారణంగా వజూ బంగమవుతుంది. దీని ఆధారము:

సూర ఎ మాయిదా యొక్క 6 వ వచనములో అల్లాహ్ తఆలా మలమూత్ర విసర్జన తరువాత నీళ్ళు లేని పక్షంలో తయమ్ముమ్ చేయమని ఆదేశించారు. దీన్ని బట్టి మలముత్ర విసర్జన వల్ల వజూ భంగమైపోతుందని స్పష్టంగా అర్థమౌతోంది.

మజీ వివరణ మరియు దాన్నుండి వజూ భంగమవుతుందనుటకు రుజువు:

మజీ ఇది మర్మాంగము నుండి వెలువడే పలుచటి ద్రవము. ఇది కామ వాంఛ కలిగినప్పుడు, భర్త తన భార్యను దగ్గరకు తీసుకున్నప్పుడు, ముఆబత్ (ఫోర్ ప్లే) చేస్తున్నప్పుడు ఇది మర్మాంగము నుండి వెలువడుతుంది. వీర్యానికి, మజీకి తేడా ఏమిటంటే వీర్యము సంభోగము చివరిలో వెలువడితే ఇది సంభోగానికి ముందు వస్తుంది. వీర్యము చిక్కగా ఉంటే ఇది కాస్త పలుచగా ఉంటుంది. ఇది నీరులా మర్మాంగము నుండి కారితే వీర్యము దుముకుతూ, చిమ్ముకుంటూ వస్తుంది.

హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు వారు ఇలా తెలిపారు: నాకు మజీ ఎక్కువగా వచ్చేది. కాని ప్రవక్త గారి కూతురే స్వయాన నా భార్య కావడంతో నేను మజీ గురించి వార్ని అడగడానికి సిగ్గుపడేవాణ్ణి. అందుకే నేను మిక్దాద్ ను దీని గురించి ప్రవక్తగారిని అడగమని చెప్పాను. వారు దర్యాప్తు చేయగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు: మజీ వస్తే మర్మాంగాన్ని కడుక్కొని వజూ చేసుకుంటే చాలు అని అన్నారు. (బుఖారీ; ముస్లిం)

హజ్రత్ సహ్ల్ ఇబ్నె హనీఫ్ రజియల్లాహు అన్హు వారు ఇలా ఉల్లేఖించారు: నాకు మాటి మాటికి మజీ వచ్చేది. దాని వలన నేను తరచూ గుసుల్ (తలస్నానం) చేయాల్సివచ్చేది. దీని గురించి నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్ద ప్రస్తావించగా ఆయన "నీవు వజూ చేసుకుంటే సరిపోతుంది" అని అన్నారు. మరి

మజీ వస్త్రానికి అంటుకుంటే ఏమి చేయాలి? అని నేను మళ్ళీ ప్రశ్నించగా "ఓ దోసిలి నీళ్ళు తీసుకుని మజీ అంటిన వస్త్రాన్ని శుభ్రం చేసుకుంటే సరిపోతుంది" (మొత్తం వస్త్రాన్ని కడగవలసిన అవసరం లేదు) అని సమాధానమిచ్చారు. (తిర్మిజీ; అబూదావూద్)

వదీ వివరణ:

సాధారణంగా వదీ అనేది మూత్ర విసర్జన తరువాత వెలువడే ఓ మురికి రంగు ద్రవము. కొన్ని సార్లు మూత్ర విసర్జన కాకుండానే ఇది మర్మాంగము నుండి వచ్చేస్తుంది. దీని వల్ల కూడా వజూ భంగమైపోతుంది. దీని ఆధారము:

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హుమా వారు ఇలా అన్నారు: మనీ, మజీ, వదీ... మనీ వల్ల గుసుల్ అనివార్యము అవుతుంది. ఇక ఈ రెండిటి వల్ల (అనగా మజీ, వదీ మూలంగా) వజూ అనివార్యము అవుతుంది. ముందు తన మర్మాంగాన్ని కడుక్కోవాలి. ఆ తరువాత వజూ చేసుకోవాలి. (సుననుల్ కుబ్రా లిల్ బైహఖీ)

అపానవాయువు (గ్యాస్) మూలంగా వజూ భంగమౌతుందనుటకు దలీలు:

హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారు: "హదస్ చేసిన వ్యక్తి ఎప్పటి వరకైతే అతడు మళ్ళీ వజూ చేసుకోడో అప్పటి వరకు అతడి నమాజు స్వీకరించబడదు". హజర్‌మూత్ నుండి విచ్చేసిన ఒక వ్యక్తి ఓ అబూ హురైరహ్ ! హదస్ అంటే ఏమిటి? అని ప్రశ్నించగా శబ్దంతో కూడిన అపానవాయువు, శబ్దం లేకుండా వచ్చిన అపానవాయువు అని సమాధానమిచ్చారు. (బుఖారీ)

'దూదహ్' అనగా మలములో ఉండే ఓ పురుగు మలమార్గము నుండి బయటకు వచ్చినా వజూ భంగమైపోతుంది. దీనికి ఆధారము:

హజ్రత్ అతా రహ్మతుల్లాహి అలైహ్ ఇలా తెలిపారు: వెనుకటి మార్గము నుండి దూదహ్ వచ్చినా, ముందు మార్గము నుండి పేలు లాంటి పురుగు బైటకు వచ్చినా వజూ చేసుకోవాలి. (బుఖారీ)

యుక్త వయసుకు చేరుకున్న స్త్రీలకు ప్రతి నెలా వచ్చే ఋతుస్రావాన్ని అరబీలో హైజ్ అంటారు. అలాగే బిడ్డకు జన్మనిచ్చిన తరువాత జరిగే రక్తస్రావాన్ని నిఫాస్ అంటారు. హైజ్ యొక్క చివరి హద్దు పది రోజులు. అనగా పది రోజుల వరకు రక్తస్రావం కొనసాగితే అది హైజ్ గా పరిగణించబడుతుంది. పది రోజుల తరువాత కూడా రక్తస్రావం కొనసాగితే దాన్ని ఇస్తెహాజా గా పరిగణిస్తారు. అలాగే నిఫాస్ యొక్క చివరి హద్దు 40 రోజులు. 40 రోజుల తరువాత కూడా రక్తము వస్తే అది ఇస్తెహాజాగా పరిగణించాలి. ఇస్తెహాజా అంటే బలహీనత వల్ల లేదా ఇతర కారణాల వల్ల వచ్చే రక్తము. అది బహిష్టు కాదు. కాబట్టి షరియత్ ప్రకారము పది రోజుల తరువాత లేదా బాలింతకు నలభై రోజుల తరువాత కూడా రక్తము వస్తున్నా ఆమె పరిశుద్ధము అయిపోతుంది. గుసుల్ చేసుకుని ఆమె నమాజు చేయడం మొదలుపెట్టేయాలి. కాని రక్తస్రావము జరుగుతున్నందున ప్రతీ నమాజు కొరకు తాజాగా వజూ చేసుకోవాలి. ఉదాహరణకు అసర్ నమాజు కొరకు వజూ చేసింది, మగ్రిబ్ సమయానికి ఆ వజూ భంగము కాలేదు. అయినా మగ్రిబ్ నమాజుకు మళ్ళీ వజూ చేయాల్సి ఉంటుంది. దీని ఆధారము:

హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా వారి

ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ ఫాతిమా బిన్తె అబీ హుబైష్ రజియల్లాహు అన్హా వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు వచ్చి ఓ దైవ ప్రవక్తా ! నాకు ఎప్పుడూ రక్తస్రావము జరుగుతూనే ఉంటుంది. మరి నేను నమాజును చేయకూడదా? అని విన్నవించుకున్నారు. దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా అన్నారు: లేదు ! అది బహిష్టు కాదు. అది రక్తనాళము నుండి వస్తోంది. నీ బహిష్టు దినములలో (పీరియడ్స్‌లో) నువ్వు నమాజు చేయకు. పీరియడ్స్ ముగిసిన తరువాత (గుసుల్ చేసుకుని ప్రతి నమాజు వేళ వస్తానికి లేదా శరీరానికి) అంటి ఉన్న రక్తాన్ని కడిగి నమాజును ఆచరించు. మరియు ప్రతి నమాజు కొరకు విడిగా వజూ చేయి. బహిష్టు దినాలు రానంత వరకు ఇలాగే చేస్తూ ఉండు. (బుఖారీ)

2. శరీరము యొక్క యే ఆవయవము నుండైనా జీమూ, నెక్కురు వచ్చినా వజూ భంగమైపోతుంది:

హజ్రత్ తమీమ్ దారీ రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనానుసారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా అన్నారు: నెక్కురు కారడం వల్ల వజూ అనివార్యమవుతుంది." (దారకుత్నీ)

హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా తెలిపారు: ఒకటి రెండు చుక్కలతో వజూ అనివార్యము కాదు. రక్తము కారితేనే వజూ అనివార్యమవుతుంది. (దారకుత్నీ)

హజ్రత్ అతా రహ్మతుల్లాహి అలైహ్ గారిని ఒక వ్యక్తి గాయము గిరించి (అనగా అతను గాయం వల్ల మళ్ళీ వజూ చేయాలా లేదా) ప్రశ్నించగా "రక్తం కారితేనే వజూ చేయాలి. గాయం దగ్గర రక్తం కనపడింది కాని కారలేదు అంటే వజూ చేయనఖ్ఖరలేదు అని జవాబిచ్చారు. (ముసన్నఫ్ అబ్దుర్రజ్జాఖ్)

3. వాంతి చేసుకున్నప్పుడు:

హజ్రత్ అబూ దర్దా రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఒకసారి వాంతి చేసుకున్నారు. అనంతరం ఆయన మళ్ళీ వజూ చేసుకున్నారు. ఈ హదీసు ఉల్లేఖనకర్త ఇలా అంటున్నారు "నేను హజ్రత్ సౌబాన్ రజియల్లాహు అన్హు వారిని దిమష్కు లోని జామియా మస్జిద్ లో కలవడం జరిగింది. వారి ముందు నేను హజ్రత్ అబూ దర్దా రజియల్లాహు అన్హు వారి ఈ మాటను ప్రస్తావించగా వారు: "అవును ! అబూ దర్దా సత్యమే పలికారు. ఆనాడు నేనే నీళ్ళు పోస్తుంటేనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు వజూ చేసారు" అని అన్నారు. (తిర్మిజీ)

4. ముక్కు నుండి రక్తము వచ్చినప్పుడు:

కొందరికి వేడి చేయడం వల్ల లేదా ఇతర కారణాల వల్ల తరచూ ముక్కు నుండి రక్తము వస్తూ ఉంటుంది. దీన్ని ఉర్దూలో నక్‌సీర్ ఫూట్‌నా అంటారు. దీని వల్ల కూడా వజూ భంగమైపోతుంది. దీనికి ఆధారము:

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ఉపదేశించారు: మీలో ఎవరికైనా నమాజులో ఉండగా వాంతి వచ్చినా, ముక్కు నుండి రక్తము వచ్చినా అతడు వెళ్ళి వజూ చేసుకొచ్చి మరులా నమాజును కొనసాగించాలి. (అంటే ఎక్కడి వరకైతే చదివాడో అక్కడి నుండి) (దారకుత్నీ)

ఇబ్నె మాజహ్ లో హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా వారి నుండి ఇలాంటిదే మరో ఉల్లేఖనము ఉటంకించబడి ఉంది. అందులో "వజూ కొరకు వెళుతూ, తిరిగి వస్తూ ఎవరితో మాట్లాడ కూడదు" అని కూడా ఉంది.

ముసన్నఫ్ అబ్దుర్రజ్జాఖ్ లో హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ రజియల్లాహు అన్హుమా వారి మరో ఉల్లేఖనములో "నమాజులో ఉండగా ముక్కు నుండి రక్తము రావడం వల్ల లేదా వాంతి చేసుకోవడం వల్ల లేదా మజీ వల్ల వజూ భంగమైనప్పుడు వజూ చేసుకొస్తూ ఎవ్వరితో మాట్లాడని పక్షంలోనే అతడు నమాజును అక్కడి నుండి కొనసాగించగలడు" అని ఉంది.

ఏ. నిద్రించినప్పుడు:

పరుండి లేదా దేనికైనా ఆనుకుని నిద్రపోతే వజూ భంగమవుతుంది. దేనికీ ఆనుకోకుండా కూర్చొని కాస్త తూలినట్లయితే వజూ భంగము కాదు. దీని ఆధారము:

హజ్రత్ సఫియా బిన్ అస్సాల్ రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఆదేశించారు: భార్యతో సంభోగించిన తరువాత (గుసుల్ చేయటానికి) మోజోళ్ళను విప్పండి. కాని అపానవాయువు పోవటం వల్ల గాని, నిద్రపోవడం వల్ల గాని మరులా వజూ చేయడానికి మోజోళ్ళను విప్పనక్కరలేదు. (ఇబ్నె మాజహ్)

ఈ ఉల్లేఖనంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మోజోళ్ళు ఏ సందర్భములో తీయడం అనివార్యము అవుతుందో దాన్ని వివరిస్తూ గుసుల్ చేయాల్సి వచ్చినప్పుడు మోజోళ్ళు తీసేయాలి, వజూ చేయాల్సి వచ్చినప్పుడు మోజోళ్ళు తీయనక్కరలేదు. వాటిపై మసహ్ చేసుకుంటే సరిపోతుందని బోధిస్తూ వజూ భంగమయ్యే సందర్భాలను పేర్కొంటూ "నిద్రపోవటం వల్ల గాని" అని అన్నారు. కాబట్టి నిద్రపోవటం వల్ల వజూ భంగమైపోతుందని తెలిసింది. కాని మేము పైన పేర్కొనట్లు పరుండి లేదా ఆనుకుని నిద్రలోకి జారిపోతేనే వజూ భంగమవుతుంది. కాస్త తూలితే వజూ భంగము కాదు. దీని కారణము కూడా ఈ హదీసులలో ప్రస్తావించబడింది:

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా తెలిపారు: వజూ పరుండి నిద్రపోయిన వానిపై నే అనివార్యము అవుతుంది. ఎందుకంటే దాని వల్ల జోళ్లు (జాయింట్స్) లూజ్ అయిపోతాయి. (తిర్మిజీ)

హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనానుసారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా అన్నారు: వెనుకటి మార్గము యొక్క ముడి మన రెండు కళ్లు. కళ్లు నిద్రించినప్పుడు ముడి ఊడిపోతుంది. (అబూదావూద్)

మలమూత్ర మార్గముల నుండి ఏది బైటికి వచ్చినా వజూ భంగమైపోతుందని ఆరంభములోనే మనము చదువుకున్నాము. మనిషి మేల్కొని ఉన్నంత వరకు తన శరీరము పై అతని పట్టు ఉంటుంది. పడుకోగానే తన శరీరము పై అతనికి ఎలాంటి కంట్రోల్ ఉండదు. అందుకే మనిషి నిద్రిస్తుండగా అతనికి తెలియకుండానే అపానవాయువు బైటికి వచ్చేస్తుంది, నోటి నుండి గురకలు రావడం మొదలవుతాయి. మరీ బలహీనంగా ఉంటే నిద్రలోనే మూత్ర విసర్జన కూడా జరిగిపోతుంది. అందుకే పై ఉల్లేఖనాలలో నిద్రించడం వల్ల మనిషి అవయవాలపై అతని పట్టు ఉండదని, ప్రత్యేకించి వెనుకటి మార్గము

పై అసలే ఉండదని దాని మూలంగా మనిషిలోని గ్యాసెస్ బయిటికి వచ్చే అవకాశము ఎక్కువ ఉందని పరుండి లేదా ఆనుకుని నిద్రించిన వారు వజూ చేసుకోవాలని ఆదేశించబడింది. అలా కాకుండా కూర్చుని తూలితే గ్యాసెస్ ఎక్కువగా బయటకు వెళ్ళే అవకాశము చాలా చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి వారు వజూ చేయనఖ్ఖరలేదు అని హదీసుల ద్వారా రూఢీ అవుతోంది.

హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు వారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి అనుచరులు (సహాబీలు) కొన్ని సందర్భాలలో ఇషా నమాజు కొరకు మసీదులో ఎదురుచూస్తూ కూర్చొని కునుకు పట్టి తూలే వారు. ఆ తరువాత అలాగే నమాజు చేసుకునేవారు. అనగా మళ్ళీ వజూ చేసుకునేవారు కాదు. (అబూదావూద్)

ప్రయాణ అలసట వల్లో లేదా ఎక్కువగా శ్రమించడం వల్లో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి కూడా కొన్ని సందర్భాలలో నమాజులో కునుకు వచ్చేది. నమాజు ముగిసిన తరువాత వారి అనుచరులు "మీరు నమాజులో నిద్రపోయారు కాని మళ్లీ వజూ చేయకుండా అలానే నమాజు చేయించారు" అని దర్యాప్తు చేయగా "పరుండి నిద్రపోయిన వానిపై వజూ అనివార్యమవుతుంది. ఎందుకంటే దాని వల్ల జోళ్ళ లూజ్ అయిపోతాయి" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు సమాధానమిచ్చారు. (అబూదావూద్)

ఇదే కారణం చేత మనిషి6. స్పృహ కోల్పోయినప్పుడు, 7. మతి స్తిమితము కోలిపోయినప్పుడు, 8. మత్తులో మునిగినప్పుడు అతడి వజూ భంగమైపోతుంది, అతడిపై వజూ అనివార్యమవుతుంది. అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కూడా తమ చివరి రోజులలో అనారోగ్యానికి గురై స్పృహ కోల్పోతున్నప్పుడు ఇలానే చేసేవారు.

హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా వారి కథనం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తమ అంతిమ దినాలలో ఒకసారి వజూ చేసి నమాజు కొరకు సంకల్పించుకుంటుండగా స్పృహ కోల్పోయారు. కాసేపటి తరువాత మెలుకువ రాగా ''అందరూ నమాజు చేసేసుకున్నారా?" అని అడిగారు. లేదు మీ కొరకు వేచి చూస్తున్నాము అని సమాధానమివ్వగా వారు వజూ కొరకు నీళ్ళు తెప్పించి వజూ చేసారు. ఆ తరువాత మళ్ళీ నమాజు చేయాలనుకున్నారు కాని మళ్ళీ స్పృహ కోల్పోయారు. కాసేపటికి స్పృహలోకి వచ్చి "నమాజు చేసుకున్నారా?" అని ప్రశ్నించగా లేదండి మీ కొరకే వేచి చూస్తున్నాము" అని సమాధానమివ్వగా మళ్ళీ వజూ కొరకు నీళ్లు తెప్పించి వజూ చేసారు. ఆ పై నమాజు కొరకు సంకల్పిస్తుండగా మళ్ళీ స్పృహ తప్పిపోయారు... (బుఖారీ; ముస్లిం)

9. నమాజులో జాగ్రత్తగా నవ్వడం:

హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు (నమాజులో) పకిలించి నవ్వినవారు వజూ మరియు నమాజును రిపీట్ చేసుకోవాలని ఆదేశించారు.

హజ్రత్ ఇమ్రాన్ ఇబ్నె హసీన్ రజియల్లాహు అన్హు వారి కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు నమాజులో పకిలించి నవ్విన వారు మరులా వజూ మరియు నమాజు చేయాలని తెలిపారు. (దారకుతీ)

ప్రత్యేక వ్యాసం

06

ముస్లిం సమాజంలో పుట్టే
ఉపద్రవాలు, ధార్మిక విముఖత

అంతిమ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు విశ్వాసాలు, ఆరాధనలు, గుణగణాలు, సామాజిక వ్యవహారాలు, మంచిని పెంపొందించడం, చెడులను నిర్మూలించడం, దైవ మార్గంలో పోరాటం తదితర విషయాలలో మార్గదర్శక సూచనలు ఇచ్చినట్లే భవిష్యత్తులో సంభవించబోయే వైముఖ ధోరణి, మార్పులు, ఉపద్రవాల గురించి కూడా తన అనుచర వర్గాన్ని సావధానపరచారు. పూర్వసమాజాలలో పతనావస్థ వచ్చి రకరకాల అపమార్గాలు పొడసూపినట్లే, తత్కారణంగా ఆ సమాజాల వారు దైవకటాక్షానికి దూరమైనట్లే తన అనుచర సమాజంపై కూడా అలాంటి విపత్కర పరిస్థితులు వచ్చిపడతాయని చెప్పారాయన (సల్లల్లాహు అలైహి వసల్లమ్).

హదీసు గ్రంథాలలో ఈ నేపథ్యంలో పొందపరచబడిన హదీసులన్నీ 'కితాబుల్ ఫితన్', 'అబ్వాబుల్ ఫితన్' అనే శీర్షికల క్రిందనే ఉన్నాయి. మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఈ ప్రవచనాల ఉద్దేశం కేవలం భవిష్యవాణి చెప్పడం కాదు. ఆ పరీక్షా ఘడియల పట్ల ముస్లింలు అప్రమత్తంగా ఉండి, వాటి దుష్ప్రభావం నుండి వారు తమను కాపాడుకోవాలన్నదే వీటి అసలు ఉద్దేశం.

ఈ ఉపోద్ఘాతం తర్వాత క్రింద పొందపరచబడిన హదీసులపై చింతన చేసి, వాటి వెలుగులో ఆత్మ పరిశీలన చేసుకున్నట్లయితే, మనకు తప్పక మార్గదర్శకత్వం లభిస్తుంది.

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు కథనం ప్రకారం ప్రవక్త మహనీయులు సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ప్రవచించారు: "మీరు (అంటే నా అనుచర సమాజ సభ్యులు) పూర్వ సముదాయాలను ఖచ్చితంగా అనుసరిస్తారు. మోకో జానెడు, ఒకో అడుగు వారి వెనుక నడుస్తారు. ఆఖరికి ఒకవేళ ఉడుం ఉండే బిలంలో దూరి ఉంటే మీరు కూడా వారినే అనుసరిస్తారు."

ఓ దైవ ప్రవక్తా ! ఇంతకి వారు (ఎవరు?) యూదులు, క్రైస్తవులేనా? అని ప్రశ్నించగా, "వారు గాక మరెవరకున్నారు?" అని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ తిరిగి ప్రశ్నించారు.

(బుఖారీ; ముస్లిం)

సంగ్రహణం:

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఈ ప్రవచనంలోని సారాంశం ఏమిటంటే; ఒకానొక కాలం రానున్నది. అప్పుడు నా అనుచర సమాజం వారు కేవలం అరువువెల్తురుపై

ఆధారపడతారు. దారి తప్పిన వారి అడుగులకు మడుగులొత్తుతూ మార్గభ్రష్టత చివరి అంచుల దాకా వెళ్ళిపోతారు. కడకు వారి పరిస్థితి ఎంత దయనీయంగా తయారవుతుందంటే గత సముదాయాలలోని తల తిరిగిన వ్యక్తి ఎవడైనా ఉడుం ఉండే కన్నంలో దూరి ఉంటే నా ఉమ్మత్ లోని ఉన్మాదులు కూడా అలాంటి పిచ్చి పనే సేస్తారు. (అంటే వేరొకరిని అనుకరించే ధోరణి బాగా ప్రబలిపోతుంది).

ఇంతకు ముందు చెప్పుకున్నట్లు ఈ హదీసు కేవలం భవిష్యవాణి మాత్రమే కాదు, ఇదొక హెచ్చరిక ! యూదులు, క్రైస్తవులు అవలంబించిన అపమార్గాల నుండి తమను కాపాడుకోమని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన అనుయాయులను ముందుగానే సావధానపర్చారు.

హుజ్రత్ అబ్దుల్లాహి ఇబ్నె అమ్ర్ ఇబ్నుల్ ఆస్ రజియల్లాహు అన్హు వారి కథనం ప్రకారం "ఒకనాడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన ఒకచేతి వ్రేళ్లను రెండవ చేతి వ్రేళ్లలో జొప్పిస్తూ (నన్ను ఉద్దేశించి), 'అమ్ర్ కుమారుడైన ఓ అబ్దుల్లాహి ! అసమర్థులైన వారు మాత్రమే మిగిలి ఉన్నప్పుడు, వారి ఒప్పందాలు వ్యవహారాలలో దగా, వంచన ఉన్నప్పుడు, వారిలో తీవ్రమైన విబేదాలు పొడసూపినప్పుడు, వారు ఈ విధంగా (ఒక చేతివ్రేళ్లు మరో చేతి వ్రేళ్లలో చొచ్చుకుపోయినట్లుగా) పరస్పరం ఘర్షణ పడినప్పుడు నీ వైఖరి ఎలా ఉంటుంది?" అని ప్రశ్నించారు. దానికాయన (రజియల్లాహు అన్హు వారు) "అప్పుడు నేనేం చేయాలి ఓ దైవప్రవక్తా ?" అని విన్నవించుకున్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ఉపదేశించారు: "ఏ విషయాన్ని, ఏ తనిని మంచిదనుకుంటావో దానిని అవలంబించు. దేనిని చెడుగా భావిస్తావో దానిని విడిచిపెట్టు. స్వీయ సంస్కరణ పట్ల శ్రద్ధ వహించు. చేతకాని దద్దమ్మలను, పరస్పరం ఘర్షణ పడేవారిని, వారి గుంపులను పట్టించుకోకు".

(బుఖారీ)

సంగ్రహణం:

హదీసు మూలంలో అని ఉంది. అరబీలో అంటే ఊక లేక పొట్టు అని అర్థం. అంటే పనిలేని మనుషులన్నమాట ! వారు పైకి మానవుల్లా కనిపించినప్పటికీ వారిలో మానవత్వ గుణం ఉండదు. కార్యదక్షత అసలే ఉండదు. వారు ఇచ్చిన మాటకు కట్టుబడరు. వారి ఒడంబడికలు మోసపూరితమై ఉంటాయి. పరస్పరం ఘర్షణ పడటం, వెన్నుపోటు పొడవటం, కుమ్ములాటలు వారి హాబీ అయి ఉంటుంది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి హయాములో అబ్దుల్లాహ్ ఇబ్నె అమ్ర్ ఇబ్నుల్ ఆస్ రజియల్లాహు అన్హు వారు మంచిని ప్రేమించే నవ యవకుల్లో ఒకరు. ఆయన్ని ఉద్దేశించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహు వసల్లమ్ వారు చాలా ముఖ్యమైన ప్రశ్న వేశారు. అనర్హులు, పరస్పరం గొడవపడే అసమర్థులు మాత్రమే కార్యరంగంలో మిగిలి ఉన్నప్పుడు నువ్వేం చేస్తావ్? అని. ప్రజలను తీర్చిదిద్దే ప్రవక్త విధానమిది. సంభోదితుని ఆశక్తిని, ఆరాటాన్ని బట్టి ఆయన కర్తవ్య బోధ చేసేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి పలుకుల్లోని ఆంతర్యం ఏమిటంటే, మనుషుల్లో మానవతా విలువలు బొత్తిగా లేకుండా పోయినప్పుడు, ఒక మంచి మాటను విని స్వాగతించుకోవడం మానేసి, స్వీయ సంస్కరణ పట్ల శ్రద్ధ వహించటం మంచిది.

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు వారి కథనం ప్రకారం ప్రవక్త మహనీయులు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ప్రవచించారు: "త్వరలోనే ఒక కాలం రానున్నది. అప్పుడు ఒక ముస్లిం శ్రేష్ఠమైన సంపద అయిన మేకల మందను కలిగి ఉంటే, దానిని తోలుకుని ఏ పర్వత శిఖరం మీదకో లేక వర్షాలు పడే ఏ లోయలోనికో పోయి తన ధర్మాన్ని (దీన్‌ను) ఉపద్రవాల నుండి కాపాడుకోవాలి."

(బుఖారీ)

సంగ్రహణం:

దివ్య ఖుర్‌ఆన్‌లో ప్రళయం అతి త్వరలోనే వచ్చేదిగా చెప్పబడింది. (ఇక్‌తరబతిస్‌సాఅహ్) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కూడా ప్రళయదినాన్ని, దానికి పూర్వం పొడసూపే ఉపద్రవాలను చాలా దగ్గరలోనే ఉన్నట్లుగా చెప్పారు. ఏ వస్తువు రావటం తథ్యమో అది చాలా సమీపంలోనే ఉందని తలపోయాలి. అది చాలా దూరానా ఉందని భావించి, దాని కోసం చేయవలసిన నన్నాహాల వట్ల బద్ధకం వహించరాదు. ఈ సూత్రాన్నుసరించే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ హదీసులో ఉపద్రవం గురించి ప్రజలను సావధానపర్చారు. జనారణ్యంలో చెడులు ప్రబలిపోయి, మనిషి తన దీన్ (ధర్మము)ను రక్షించుకోవటమే గగనమై పోయినప్పుడు అతని వద్ద గొర్రెల మంద గనక ఉంటే, వాటిని తోలుకుని ఏ కొండ మీదకో, లోయలోనికో వెళ్ళిపోవటం మంచిది. గొర్రెలు అక్కడ మొలకెత్తే పచ్చికను తిని బ్రతుకుతాయి. ఇతనేమో ఆ గొర్రెలనే తన జీవనాధారంగా చేసుకుని తన ధర్మం (దీన్) పై సురక్షితంగా ఉండగలుగుతాడు. జనావాసాలలో పొడసూపిన ఫిత్నాల (అంటే పరీక్షల, ఉపద్రవాల) నుండి తనను కాపాడుకోగలుగుతాడు.

హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు కథనం ప్రకారం అంతిమ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ విధంగా ప్రవచించారు: "ఒక కాలం రానున్నది. అప్పుడు ఏకాగ్రతతో ధర్మం (దీన్) పై నిలబడి ఉండే వ్యక్తి మండే నిప్పు కణికను చేతిలో పట్టుకున్న మనిషి లాంటివాడు".

(తిర్మిజీ)

సంగ్రహణం:

అంటే రానున్న కాలంలో ధర్మరాహిత్యం, అవిధేయత సమాజంలో సర్వత్రా వ్యాపించి ఉంటాయి. ధర్మాధర్మాల (హలాల్–హరామ్‌ల) మధ్య వ్యత్యాసమే లేకుండా పోతుంది. మానవత్వం విలవిల్లాడుతూ ఉంటుంది. అటువంటి విపత్కర స్థితిలో దైవం మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఆదేశాలపై స్థిరంగా ఉండటం, హరామ్‌ను విడనాడి హలాల్‌కు కట్టుబడి ఉండటం గొప్ప ఓరిమికి, స్థయిర్యానికి తార్కాణం అనిపించుకుంటుంది. చేత్తో నిప్పు కణికను పట్టుకుని గడపటం ఎంత కష్టమో ఇదీ అంతే కష్టం.

హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ విధంగా ప్రవచించారు: "మీరు ఉంటున్న ఈ కాలంలో ఎవరయినా సరే ఎక్కువ భాగం దైవాజ్ఞలకు కట్టుబడి ఉండి, పదవ భాగాన్ని పరిత్యజించినా అతనికి మూడినట్టే. తరువాత ఒక కాలం రానున్నది. ఆ కాలంలో ఏ వ్యక్తి అయినా దైవాదేశాలలో పదవ వంతును శిరసావహించినా

అతను మోక్షానికి అర్హుడవ్వుతాడు".

(తిర్మిజీ)

సంగ్రహణం:

మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి శుభవంతమైన కాలంలో ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లమ్) గారి ప్రత్యక్ష సహచర్యంలో ఉండి శిక్షణ పొందే సువర్ణావకాశం సహాబాకు లభించింది. తత్ఫలితంగా దైవారాధనలను వారు ఎంతో మక్కువతో చేసేవారు. దైవాజ్ఞలను మనస్ఫూర్తిగా పాలించేవారు. దైవానికి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి విధేయులై జీవించటం వారి దినచర్యలో ఒక ముఖ్య భాగమై పోయింది. ఇలాంటి సానుకూల వాతావరణంలో ఎవరయినా దైవాదేశాలను శిరసావహించటంలో ఏ కాస్త అలసత్వం ప్రదర్శించినా అది క్షంతవ్యం కాజాలదన్నది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పలుకులలోని ఆంతర్యం. అలసత్వం ప్రదర్శించేవాడు దోషిగా ఖరారు చేయబడతాడు. దైవ సమక్షంలో అతనికి నిలదీత తప్పదు.

దీంతోపాటే ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు రానున్న ఒక కాలాన్ని గురించి కూడా అభివర్ణించారు. అది ధర్మావలంబీకుల పాలిట ఎంత గడ్డుగా, మరెంత దుర్భరంగా ఉంటుందంటే, అప్పుడు ఏ వ్యక్తి అయినా దైవాదేశాలలో పదవవంతు ఆచరించినా సరే అది అతని పాలిట ముక్తికి సోపానమవుతుంది.

ఒక ప్రత్యేక జికర్

విశ్వాసుల మాతృమూర్తి హజ్రత్ జువైరియా రజియల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించారు:

"ఒకరోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఫజర్ జమాజు చేసి బయటకు వెళ్ళారా. అప్పుడామె నమాజు చేసిన స్థలంలోనే కూర్చొని ఏమో చదువుకుంటున్నారు. చాలాసేపటి తరువాత 'చాష్త్' సమయానికి ఆయన తిగరిగొచ్చారు. హజ్రత్ జువైరియా రజియల్లాహు అన్హా అలాగే కూర్చొని దైవ ధ్యానంలో నిమగ్నమై ఉన్నారు. (అది చూసి) దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు "నేను నీ దగ్గర నుండి వెళ్ళినప్పటి నుండీ సరిగ్గా ఇదే స్థితిలో, ఇదేవిధంగా పఠిస్తున్నావా?" అని ఆమెను అడిగారు.

ఆమె "అవును ఓ దైవ ప్రవక్తా !" అని సమాధానమివ్వగా వారు ఇలా అన్నారు:

"నీ దగ్గరి నుండి వెళ్ళిన తరువాత నేను నాలుగు వచనాలు మూడు సార్లు పలికాను. వాటిని ఒకవేళ నువ్వు ఉదయం నుండి పఠించిన 'వజీఫాతో పాటు తూచినట్లయితే వాటి బరువే ఎక్కువ ఉంటుంది"

ఆ వచనాలు ఏమిటంటే....

"సుబ్‌హానల్లాహి వబిహందిహీ, అదద ఖల్‌ఖిహీ, వరిజా నఫ్సిహీ వజినత అర్‌షిహీ వ మిదాద కలిమాతిహీ"

(ముస్లిం)

మీ సంవత్సరపు చందా మా అంకౌంట్‌లో డిపాజిట్ చేసేటప్పుడు మా IFSC Code వ్రాయడం మరువకండి. అలాగే డిపాజిట్ చేసిన తరువాత మాకు ఫోన్ చేసి తప్పక తెలుపండి. లేకపోతే డబ్బులు డిపాజిట్ చేసిన వారి వివరాలు మాకు తెలియవు. మా IFSC Code ANDB0000352

ప్రత్యేక వ్యాసం

07 ఈసాలే సవాబ్

ఈసాలే సవాబ్ అనేది ఇస్లామీయ ధార్మిక విశ్వాసాలలో ఓ ముఖ్యమైన విశ్వాసము. ముస్లింలలో "మోతజిలా" వర్గానికి చెందిన వారు, వారి తరువాత వారి అడుగుజాడలలో నడుస్తున్న వారు (ఉదా: మున్‌కిరీనే హదీస్ అనగా అహ్లే ఖుర్‌ఆన్ వర్గానికి చెందిన వారు) ఈసాలే సవాబ్‌ను పూర్తిగా నిరాకరిస్తారు. అహ్లే సున్నత్ వల్ జమాఅత్ ప్రకారం ఒక ముస్లిం ఈ లోకాన్ని విడిచిన తరువాత అతడి బంధుమిత్రులు లేదా ఇంకే ఇతర ముస్లిం సోదరులైనా తన పుణ్యకార్యాల ప్రతిఫలం అతడికి అందిచాలనుకుంటే అతడికి అందించగలరు.

ఇమామ్ అబూ జాఫర్ తహావీ (రహ్మ) గారు ఈసాలే సవాబ్ విషయంలో తమ ప్రముఖ పుస్తకమైన "అల్ అఖీదతుత్ తహావియ్యహ్" లో ముస్లింల విశ్వాసాన్ని పేర్కొంటూ ఇలా అంటున్నారు:

వ ఫీ దుఆయిల్ అహ్యాయి వ సదఖతిహిమ్ మన్‌ఫఅతున్ లిల్ అమ్వాత్

బ్రతికున్న వారి ప్రార్థనలు, వారి దానధర్మాల ప్రతిఫలం చనిపోయినవారికి చేరుతుంది.

దీన్ని విశ్లేషిస్తూ హకీముల్ ఉమ్మత్ ఖారీ ముహమ్మద్ తయ్యిబ్ సాహెబ్ గారు ఇలా అంటున్నారు:

చనిపోయినవారికి పలువిధాలుగా బ్రతికున్న వారి పుణ్యకార్యాల ప్రతిఫలం చేరగలదు అన్నది అహ్లే సున్నత్ వల్ జమాఅత్ వారి సమగ్ర విశ్వాసం.

ఇమామ్ నవవీ షాఫయీ (ర.అ) గారు ముకద్దమహ్ సహీ ముస్లిమ్ పై వారు వ్రాసిన వ్యాఖ్యానములో ఒక అంశంపై చర్చిస్తూ అక్కడే ఈ అఖీదా (విశ్వాసము)పై కూడా వెలుగు వేసారు:

"దానధర్మాలు మృతునికి లాభాన్నిస్తాయన్నది నిర్వివాదాస్పద అంశం" అన్న ఇమామ్ ముస్లిం ర.హ గారి మాటకు అర్థం ఏమిటంటే ఎవరైనా తన తల్లిదండ్రులకు మంచి చేయాలనుకుంటే వారి తరుపు నుండి దానధర్మాలు చేయాలి. ఎందుకంటే దానధర్మాల పుణ్యము వారికి చేరుతుంది. వారు దాని నుండి లబ్ధి పొందుతారన్నది ముస్లింల మధ్య నిర్వివాద అంశం. ఇదే వాస్తవము కూడా. ఇక కాజిఉల్ కుజాత్ అబుహసన్ మావర్దీ అల్ బిస్రీ అల్ ఫకీహ్ అష్ షాఫయీ ఏదైతే తన పుస్తకం "హావీ"లో మరణాంతరం మృతునికి ఎటువంటి పుణ్యము చేరదని కొంత మంది అహ్లే కలామ్ వారి అభిప్రాయాన్ని పేర్కొన్నారో నిస్సందేహంగా అది సరికాదు. అది పొరపాటు, ఖుర్‌ఆన్ మరియు హదీస్ సూక్తులకు మరియు ఇజ్మా ఎ ఉమ్మత్ (ముస్లిం పండితుల ఏకాభిప్రాయం)కు వ్యతిరేకమైనది. కాబట్టి దాన్ని ఖాతరు

చేయనఖ్ఖరలేదు.

ఇమామ్ కుర్తుబీ (ర.హ) గారు కూడా తమ తఫ్సీర్ "అహ్కాముల్ ఖుర్ఆన్"లో దివ్య ఖుర్ఆన్ వచనము "వలిల్లాహి అలన్నాసి హిజ్జుల్ బైతి మనిస్తతాఅ ఇలైహి సబీలా" పై వ్యాఖ్యానిస్తూ "నాల్గవ అంశం"లో హజ్జే బదల్ నియమాలను పేర్కొంటూ ఈ అఖీదా పై ముస్లింలందరి ఏకగ్రీవ నిర్ణయాన్ని ఇలా పేర్కొన్నారు:

'తల్లిదండ్రుల తరుపు నుండి హజ్ చేయడం' నఫిల్ కార్యాల ఈసాలే సవాబ్ క్రిందకు వస్తుందని అనేందుకు ఈ హదీసులో స్పష్టమైన ఆధారము ఉంది. చూడండి దైవ ప్రవక్త (స) వారు తల్లిదండ్రుల తరుపు నుండి హజ్ చేయడాన్ని అప్పు తీర్చడంతో పోల్చారు. ముస్లింల ఇజ్మా ప్రకారం ఒక వ్యక్తి చనిపోతే అతడిపై అప్పు గనక ఉంటే అతడి వలీకి తన డబ్బు నుండి ఆ అప్పు తీర్చడం విధికాదు. అయినప్పటికి తానే ఆ అప్పు తీరిస్తే అతడిపై నుండి ఆ అప్పు తొలగిపోతుంది. ఇమామ్ అబిల్ ఇజ్ దిమష్కి (ర.హ) గారు అంటున్నారు:

అహ్లే సున్నత్ వల్ జమాఅత్ సమగ్ర నిర్ణయం ప్రకారం మృతులు బ్రతికున్న వారి సదాచారాల నుండి రెండు విధాలుగా లబ్ధి పొందగలరు. ఒకటి మృతులు తాము బ్రతికుండగానే ఏర్పర్చుకున్న మార్గాల నుండి, రెండవది ముస్లింలు వారి కొరకు చేసే దుఆ, ఇస్తెగ్ఫార్, సదఖా, హజ్ మొదలైనవాటి నుండి. (ఈ విషయంలో మరో చిన్న అభిప్రాయ బేధాన్ని పేర్కొన్న తరువాత ఇలా వ్రాస్తున్నారు) మరియు కొంత మంది బిద్అతీలు (అనగా ధర్మంలో క్రొత్త పోకడలను సృష్టించుకున్నవారు) బ్రతికున్న వారి నుండి చనిపోయినవారికి ఎటువంటి లాభము చేకూరదు అని అంటున్నారు. దుఆ ద్వారానూ ఇంకే ఇతర కార్యము ద్వారానూ. ఇటువంటి వారి మాటలు ఖుర్ఆన్, హదీసుల వెలుగులో ఆమోదయోగ్యము కావు.

ఆపై ఇలా అంటున్నారు:

మొదటి విధానము అనగా "మృతులు తమ జీవితంలోనే ఏర్పర్చుకున్న పుణ్య మార్గాల నుండి లబ్ధి పొందడం" దీన్ని రజువు చేయడానికి ఇమామ్ ముస్లిం మరియు ఇతర ముహద్దిసీన్‌లు తమ సనద్ తో పేర్కొన్న ఈ హదీసు ఒక్కటి చాలు: ఆదమ్ కుమారుడు చనిపోయినప్పుడు మూడు పుణ్యాలు తప్ప అతడి పుణ్యాల పరంపర నిలిచిపోతుంది. 1. సదఖ ఎ జారియా, 2. అతడి కొరకు దుఆ చేసే మంచి సంతానము, 3. అతడి మరణాంతరము కూడా ప్రజలు లబ్ధిపొందే అతడి జ్ఞానము.

(ముస్లిం; అబూదావూద్; తిర్మిజీ)

మరియు రెండవ విధానము అనగా పూర్తిగా ఇతరులు చేసే సదాచారాల పుణ్యము అతడికి చేరడం: దీని ఆధారము కూడా కితాబుల్లాహ్ (దైవ గ్రంధము), సున్నతే రసూల్ (ప్రవక్త వారి ఆచరణ), ఇజ్మా ఎ ఉమ్మత్ (ముస్లిం పండితుల ఏకాభిప్రాయం) మరియు ఖియాసే సహీహ్ ఈ నాలుగు ధర్మ సూత్రాలలోనూ ఉంది.

ఆ తరువాత వారు పలు ఆధారాలను పేర్కొన్నారు. ఇక్కడ వాటి నుండి ఒకొక్క ఉదాహరణను ఉటంకించడం జరుగుతోంది.

దైవ గ్రంధము నుండి ఆధారము ఏమిటంటే దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇలా అన్నారు:

వల్లజీన జాఊ మిమ్ బఅదిహిమ్ యకూలూన రబ్బనగ్ఫిర్‌లనా వలి ఇఖ్వానినల్లజీన సబకూనా బిల్ ఈమాన్

మరి ఎవరైతే వారి తరువాత వచ్చారో వారు ఇలా అంటారు: "ఓ మా ప్రభూ ! మమ్మల్ని మరియు మా కంటే ముందు విశ్వసించిన మా సోదరులను

క్షమించు".

(సూర ఎ హషర్: 59/10)

ఇందులో అల్లాహ్ తఆలా చనిపోయిన విశ్వాసుల కొరకు బ్రతికున్న విశ్వాసులు దుఆ చేయడాన్ని ప్రశంసించారు. ఒక వేళ వారి ఈ కార్యము ఆమోదయోగ్యము కానట్లయితే దివ్య ఖుర్ఆన్‌లో దాన్ని ప్రశంసించేవారు కాదు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఆచరణ నుండి ఆధారము కొరకు ఇమామ్ అబూ దావూద్ (ర.హ్మ) గారు సహీ సనద్ తో హఫ్రత్ ఉస్మాన్ ఎ గనీ (ర.జి) గారి నుండి ఉల్లేఖించిన ఈ హదీసును చూడగలరు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు చనిపోయిన వారిని పూడ్చిపెట్టిన తరువాత వారి సమాధి వద్ద నిలబడి "మీ సోదరుడి పాపక్షమాపణ కొరకు దుఆ చేయండి. అతడికి స్థైర్యాన్ని ప్రసాదించమని కోరండి. ఎందుకంటే ఇప్పుడు అతడు ప్రశ్నించబడతాడు.

(అబూ దావూద్: కితాబుల్ జనాయిజ్)

ఇజ్మా ఎ ఉమ్మత్ యొక్క ఆధారము ఏమిటంటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కాలము నుండి ఇవాల్టి వరకు ఉమ్మత్ (విశ్వాసులు) ఎటువంటి బేధాభిప్రాయము లేకుండా చనిపోయినవారి పై జనాజా నమాజు చదువుతూ, పాపక్షమాపణకై ప్రార్థిస్తూ వస్తున్నారు. ఇది చనిపోయినవారి సొంత కార్యము కాదు, పరుల కార్యము. కాని వారికి ఈ పరుల కార్యము ద్వారా లాభము కలుగుతుంది. ఈ కార్యము (అనగా జనాజా నమాజు) గురించి గాని, అది మృతునికి లాభముచేకూర్చే విషయంలో గానీ ఏ ఒక్కరికి కూడా భిన్నాభిప్రాయము లేదు.

ఖియాసే సహీహ్ మరియు మనిషి వివేకము కూడా దీన్నే సమర్థిస్తుంది. ఎందుకంటే నఫిల్ కార్యాల పుణ్యము అది దాసుడి సొంత హక్కు. దాన్ని ఎవరికైనా బహూకరించాలనుకుంటే అందులో ఎటువంటి ఆటంకము లేదు. ఎలాగైతే ఓ సజీవుడు మృతుని అప్పు తీరిస్తే అతడి అప్పు నిస్సంకోచముగా తీరిపోతుందో అదేవిధంగా ఒక మనిషి ఓ పుణ్యకార్యము చేసి దాని పుణ్యాన్ని ఇతరులకు బహూకరిస్తే అది వారికి చేరడంలో వివేచనా పరంగా ఎటువంటి సంకోచము కలుగదు. వల్లాహు ఆలము.

(షర్‌హుల్ అకీదతుత్ తహావియ్యహ్)

ఏమైనప్పటికి ! ఇది ఈసాలే సవాబ్‌కు సంబంధించిన ఆధారము. చనిపోయిన వారికి బ్రతికున్న వారి సత్కర్మల ఈసాలే సవాబ్ చేయడం ఇజ్మా ఎ ఉమ్మత్ ద్వారా రుజువైన, ధర్మసమ్మతమైన విషయము. ఆ చనిపోయిన వారు బ్రతికుండగా దానికి మార్గాలు స్వయంగా ఏర్పర్చుకున్నా, లేదా ముస్లింలే తమ తరుపు నుండి పుణ్యాన్ని చేర్చినా రెండూ సరైనవే. ఎవరైతే దీనికి విరుద్ధంగా ఈసాలే సవాబ్ ఎందుకూ పనికి రాని, మృతునికి లాభము చేకూర్చని పని అని భావిస్తున్నారో వారు ఇజ్మా ఎ ఉమ్మత్ ను వ్యతిరేకించువారు, బిద్‌ఆతీలు, అహ్లే సున్నత్ వల్ జమాఅత్ నుండి తొలగిపోయిన వారు. ఇక అహ్లే సున్నత్ వల్ జమాఅత్ కు చెందిన ఇమాముల మధ్య ఈసాలే సవాబ్ ధర్మసమ్మతమైన కార్యము కావడంలో విభేదము లేకున్నా దాని పద్ధతి, విధానము విషయంలో స్వల్ప విభేదము ఉంది. కొంత మంది విద్వాంసుల ప్రకారము అది కొన్ని ఆరాధనలకే పరిమితం, మరి కొందరి ప్రకారము అది అపరిమితము. ఇమామ్ మాలిక్ (రహ్మ) మరియు ఇమామ్ షాఫయీ (ర.హ్మ) దాన్ని కొన్ని సదాచరణలకే పరిమితం చేస్తారు. ఇమామే ఆజమ్ అబూ హనీఫా, ఇమామ్ అహ్మద్ మరియు జుమ్‌హూర్

సలఫ్ అన్ని నఫిల్ పుణ్యకార్యాల ద్వారా ఈసాలే సవాబ్ చేయడాన్ని ధర్మసమ్మతమైనదిగా భావిస్తారు. ఇమామ్ ఇబ్నుల్ ఇజ్ దిమష్కి ఇలా అంటున్నారు:

శారీరక ఆరాధనలు ఉదా: రోజా, నమాజ్, దివ్య ఖుర్ఆన్ పారాయణం మరియు దైవ నామస్మరణం ద్వారా ఈసాలే సవాబ్ చేయడంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఇమామ్ అబూ హనీఫా, ఇమామ్ అహ్మద్ మరియు జుమ్హూర్ సలఫ్ ప్రకారం ఈ సదాచరణల పుణ్యం మృతునికి చేరుతుంది. ఇమామ్ మాలిక్ మరియు ఇమామ్ షాఫయీ గారి ప్రసిద్ధిగాంచిన ఫత్వా ప్రకారం మృతునికి చేరదు.

'ప్రసిద్ధిగాంచిన ఫత్వా ప్రకారము' అని ఎందుకు అన్నామంటే తరువాత పరిశోధకులైన షాఫయీ విద్వాంసులు కూడా శారీరక ఆరాధనల ద్వారా ఈసాలే సవాబ్ ధర్మసమ్మతమైనదని, మృతునికి సవాబ్ చేరుతుందన్న ఫత్వానే వారు స్వీకరిస్తూ జుమ్హూర్ విద్వాంసుల మాటనే వారు సపోర్టు చేసారు. దీని వివరణ ఇన్షాఅల్లాహ్ ఇదే పుస్తకంలో మీరు ముందు చూస్తారు.

జుమ్హూర్ విద్వాంసులు అవలంభించిన బాటను సమర్థిస్తూ ఈ క్రింది ఉల్లేఖనాలను చూపించవచ్చు:

ఇమామ్ ముస్లిం (ర.హ) గారు హజ్రత్ బురైదహ్ (ర.జి) గారి నుండి ఉటంకిస్తున్నారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు సహాబా ఎ కిరామ్ (ర.అ)కు ఈ విధంగా బోధించే వారు: మీరు శ్మశానానికి వెళ్ళినప్పుడు ఇలా అనండి "ఓ విశ్వాసులారా ! మీ పై శాంతి కురియుగాక (అస్సలాము అలైకుమ్). మేము కూడా మీ వద్దకు రానున్నాము. మేము మా కొరకు మరియు మీ కొరకు అల్లాహ్ తఆలా తో ప్రార్థిస్తున్నాము.

(ముస్లిం)

ఇది మరియు ఇటువంటి ఇతర కౌలీ మరియు ఫేలీ ఉల్లేఖనాలు ఏవైతే పలు విధాలుగా ఉటంకించబడ్డాయో అవన్నీ కూడా 'సజీవులు మృతుల కోసం చేసే దుఆ, ఇస్తెగ్ఫార్ ద్వారా మృతులకు లాభముకలుగుతుం'దనేందుకు ఆదారాలు.

బుఖారీ మరియు ముస్లింలో హజ్రత్ ఆయిషా (ర.జి) గారి ఉల్లేఖనం ఉంది: ఒక వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో హాజరై ఇలా ప్రశ్నించాడు: ఓ దైవ ప్రవక్తా ! హఠాత్తుగా మా అమ్మగారు చనిపోయారు. ఆవిడ (చనిపోక ముందు) ఏమీ చెప్పలేకపోయారు. ఆవిడ ఏమైన చెప్పగలిగుంటే తప్పకుండా సదఖా చేయించే వారు అని నాకు అనిపిస్తుంది. నేను ఇప్పుడు వారి కొరకు ఏమైనా సదఖా చేస్తే వారికి (దాని) ఫుణ్యం లభిస్తుందా? దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అవును (వారికి ఫుణ్యం లభిస్తుంది) అని సమాధానమిచ్చారు.

ఇది మరియు బుఖారీ లోనే ఉల్లేఖించబడ్డ హజ్రత్ సాద్ ఇబ్నె ఉబాదహ్ (ర.జి) గారి ఇలాంటి మరో సంఘటన ద్వారా మృతులకు సజీవుల దానధర్మాల పుణ్యం లభిస్తుందని అర్థమవుతుంది.

బుఖారీ మరియు ముస్లింలో హజ్రత్ ఆయిషా (ర.జి) గారిచే ఉల్లేఖించబడింది: ఎవరైనా చనిపోయినప్పుడు అతడిపై ఉపవాసాలు (ఖజా చేయవలసినవి) ఉన్నట్లయితే అతడి తరుపు నుండి అతడి వలీ ఉపవాసం ఉండాలి.

ఇది మరియు ఇటువంటి (ఇతర) ఉల్లేఖనాల ద్వారా తెలిసేదేమిటంటే శారీరక ఆరాధనల పుణ్యము కూడా మృతునికి చేరుతుంది. ఇక అతడి

వలీ ఉపవాసాల రూపములోనే వాటిని పూర్తిచేయాలా లేక ఫిదియా చెల్లించి కూడా అతడ్ని ఆ భారము నుండి విముక్తుడిని చేయగలడా? అన్నది వేరే విషయం. ఇందులో భిన్నాభిప్రాయాలున్నాయి. ఇమామ్ ఆజమ్ (రహ్మ) గారి ప్రకారం హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (ర.జి) గారి ఉల్లేఖనం ఆధారంగా ఉపవాసము యొక్క ఫిదియా చెల్లించడమే ఉత్తమము.

సహీ బుఖారీలో హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (ర.జి) గారిచే ఉల్లేఖించబడింది:

ఒక స్త్రీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో హాజరై ఇలా అన్నది: ఓ దైవ ప్రవక్తా ! మా అమ్మ గారు హజ్ చేయాలని మొక్కుకున్నారు. కాని దాన్ని నెరవేర్చక ముందే చనిపోయారు. నేను ఆవిడ తరుఫు నుండి హజ్ చేయనా? ప్రవక్త గారు సమాధానమిచ్చారు: వారి తరుఫు నుండి మీరు హజ్ చేయండి. చూడండి ! ఆవిడ పై ఏదైనా అప్పు ఉండుంటే మీరు చెల్లించరా? (తప్పకుండా చెల్లిస్తారు) మరి అల్లాహ్ యొక్క హక్కును కూడా తీర్చండి. ఎందుకంటే మన విధేయతకు అల్లాహ్ యే ఎక్కువ హక్కుదారుడు.

దీని ద్వారా చనిపోయిన వారికి హజ్ యొక్క పుణ్యాన్ని కూడా చేర్చవచ్చని తెలిసింది. గుర్తుంచుకోండి ! వాస్తవానికి హజ్ కూడా శారీరక ఆరాధనే. డబ్బు దానికి సాధనమైనప్పటికీ అది అందరికీ అవసరము లేదు. హరమ్ షరీఫ్‌లో ఉండే వాళ్ళు ఎటువంటి ఖర్చు లేకుండా కేవలం హజ్ యొక్క విధులను పూర్తి చేస్తారు. మరి వారి హజ్ అందరి దగ్గర ఆమోదయోగ్యమైనదే. కాబట్టి హజ్ వాస్తవంగా శారీరక ఆరాధనే అని తెలిసింది.

ఇమామ్ అహ్మద్ (ర.అ) గారు హసన్ సనద్ ద్వారా హజ్రత్ జాబిర్ ఇబ్నె అబ్దుల్లాహ్ (ర.జి) గారి నుండి ఉల్లేఖించారు:

ఒక వ్యక్తి చనిపోతే మేము వారి జనాజాను సిద్ధం చేసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు తీసుకొచ్చాము. జనాజా నమాజు చదివించండి అని వారితో అన్నాము. కాస్త ముందుకెళ్ళాక ఆగి "చనిపోయిన వ్యక్తి రుణగ్రస్తుడు కాదు కదా?" అని దర్యాప్తు చేశారు. అతడి పై 2 దీనార్ల అప్పు ఉందని తెలిపారు. ఇది విని వారు వెనక్కి వచ్చేశారు. ఇది చూసి హజ్రత్ అబూ కతాదా (ర.జి) గారు అన్నారు: ఓ దైవ ప్రవక్తా ! అతడి అప్పు తీర్చడం నా బాధ్యత. అప్పు తీర్చబడునని వారికి నమ్మకం కలిగాక వారు జనాజా నమాజు చదివించారు. మరుసటి రోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అప్పు గురించి మళ్ళీ దర్యాప్తు చేశారు. హజ్రత్ కతాదా (ర.జి) గారు ఆ అప్పు తీర్చేయబడిందని చెప్పగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఇలా అన్నారు: "అల్ ఆన బర్రద్త అలైహి జిల్దహ్" ఇప్పుడు నువ్వు అతడి ఆత్మకు శాంతి కలిగించావ్.

దీని ద్వారా కూడా మనకు తెలిసిందేమిటంటే కొడుకులు, బంధువులేంటి? ఎవరైనా అపరిచిత వ్యక్తి కూడా చనిపోయిన వాడి మంచి కోరుతూ అప్పు తీరిస్తే లేదా అతడికి ఇంకేదైనా లాభాన్ని చేకూర్చాలనుకుంటే షరియత్‌లో దానికి ఆస్కారము ఉంది. అతడి ఈ ఈసాలే నవాబ్ అంగీకరించబడుతుంది.

ఇమామ్ అహ్మద్, ఇమామ్ అబూ దావూద్ మరియు ఇమామ్ తిర్మిజీ (రహ్మ) మొదలైన వారిచే ఉల్లేఖించబడిన ఓ పెద్ద ఉల్లేఖనము చివరిలో ఇలా ఉంది:

ఈద్‌గాహ్ నుండి తిరిగొచ్చిన తరువాత వారు (ప్రవక్త గారు) ఓ మేకను బిస్మిల్లాహి వల్లాహు అక్బర్ అని జుబహ్ చేశారు మరియు ఇలా అన్నారు: ఓ అల్లాహ్ ! ఈ ఖుర్బానీ నా తరుపు నుండి మరియు నా ఉమ్మత్‌లో ఖుర్బానీ చేయలేకపోయిన వారి తరుపు నుండి.

ఈ ఉల్లేఖనం ద్వారా నఫిల్ కార్యాలు ఇతర ముస్లింల తరుపు నుండి కూడా చేయవచ్చని బాగా అర్థమైంది.

ఇవే కాకుండా ఇంకా ఎన్నో ఉల్లేఖనాలు హదీసు గ్రంథాలలో ఉన్నాయి. ఉదాహరణకు:

సాద్ బిన్ ఉబాదా (ర.జి) గారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తమ చెల్లి తరుపు నుండి ఓ నీటి కాలువను త్రవ్వించమని సలహా ఇచ్చారు. దాని పుణ్యం ఆమెకు చేరుతూ ఉండాలని.

హజ్రత్ ఆయిషా (ర.జి) గారు తమ సోదరుడు అబ్దుర్రహ్మాన్ (ర.జి) గారి తరుపు నుండి ఏతెకాఫ్ చేశారు మరియు బానిసను విడుదల చేశారు. హజ్రత్ అలీ (ర.జి) గారు ఓ వృద్ధుడికి అతడు హజ్‌కు వెళ్ళలేకపోతే తన తరుపు నుండి ఎవరినైనా హజ్‌కు పంపమని సలహా ఇచ్చారు.
(తఫ్‌సీరే కుర్తుబీ)

హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ (ర.జి) గారు తమ తండ్రి 100 మంది బానిసలను విడుదల చేయాలని వొక్కుకున్నారని, కాని దాన్ని పూర్తి చేయలేకపోయారని, వారు చనిపోయిన తరువాత తన సోదరుడైన హిషామ్ తన వంతు 50 మంది బానిసలను విడుదల చేశాడని, తాను కూడా తన వంతుగా 50 మంది బానిసలను విడుదల చేయవచ్చా? అని ప్రవక్త గారితో దర్యాప్తు చేయగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా అన్నారు: మీ తండ్రి తౌహీద్‌ను (ఏక దైవారాధనను) స్వీకరించినట్లయితే వారికి దాని లాభము కలుగుతుంది. వారి తరుపు నుండి బానిసలను విడుదల చేసినా, లేక దానధర్మాలు చేసినా లేక హజ్ చేసినా (అన్నిటి పుణ్యము చేరుతుంది).
(అబూదావూద్).

దీని ద్వారా అర్థమయ్యింది ఏమిటంటే ఈసాలే సవాబ్ లాభదాయకం కావడానికి విశ్వాసి అయి ఉండాలి. విశ్వాసి అయి ఉంటే సజీవుల ఈసాలే సవాబ్ యొక్క లాభము మృతునికి తప్పకుండా కలుగుతుంది. ఇందులో ఎటువంటి సంకోచానికి తావు లేదు.

ఇమామ్ బైహఖీ (ర.హ్మ) గారు షుఅబుల్ ఈమాన్‌లో హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (ర.జి) గారి నుండి ఉల్లేఖించారు:

నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని ఇలా సెలవిస్తుండగా విన్నాను: మీలో ఎవరైనా చనిపోయినప్పుడు అతడ్ని అట్టిపెట్టొద్దు. త్వరగా అతడి సమాధిలోకి అతడ్ని చేర్చేయండి. మరియు (పూడ్చి పెట్టిన తరువాత) అతడి తల వద్ద సూర ఎ బఖరహ్ యొక్క ఆరంభ వచనాలు, కాళ్ళ వద్ద సూర ఎ బఖరహ్ చివరి వచనములు పఠించండి.

దీన్ని బట్టి అర్థమైంది ఏమిటంటే ఇతర నఫిల్ సత్కార్యాలలానే దివ్య ఖుర్‌ఆన్ పారాయణము యొక్క ఈసాలే సవాబ్ కూడా ధర్మసమ్మతమైనదే. మరియు దాని ద్వారా మృతునికి లాభము చేకూరుతుంది. ఈ కాలానికి చెందిన ముహక్కిక్, ముఫస్సిర్ మరియు ఫకీహ్, ముదబ్బిర్ అల్లామా డాక్టర్ వహ్బా జుహైలీ (ర.హ్మ) గారు "అత్ తఫ్‌సీరుల్ మునీర్"లో వ్రాస్తున్నారు:

నలుగురు ఇమాముల వద్ద దృవీకరించబడ్డ,

ఆమోదించబడ్డ విషయం ఏమిటంటే ఖుర్ఆన్ పారాయణం యొక్క పుణ్యం కూడా మృతునికి చేరుతుంది. ఎందుకంటే అది దివ్య ఖుర్ఆన్ –దేన్ని పఠించేటప్పుడైతే అల్లాహ్ తఆలా యొక్క కరుణకటాక్షాలు వర్షిస్తాయో– దాని ద్వారా దుఆ చేయడం మరియు (దాని పుణ్యాన్ని) బహుకరించడం. మరి దుఆ మరియు సదఖా మయ్యిత్‌కు చేరుతుందన్న విషయం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సున్నత్ ద్వారా రుజువైన విషయం. మరియు ఇది అందరూ ఏకీభవించిన విషయం.

పైన పేర్కొనబడిన ఉల్లేఖనాలన్నిటి ద్వారా ఈ క్రింది విషయాలు స్పష్టమైపోయాయి:

1. ఈసాలే సవాబ్ బర్‌హఖ్ (ధర్మసమ్మతమైన కార్యం). సలఫ్ నుండి ఖలఫ్ వరకు (పూర్వీకుల నుండి తరువాత వచ్చిన వారి వరకు) అందరూ దీనిపై ఏకీభవించారు.

2. నోటితో చేసే అన్ని సత్కార్యములు, శారీరక ఆరాధనలు, ధనం ద్వారా చేసే ఆరాధనలు, అన్నిటి ఈసాలే సవాబ్ చేయవచ్చు.

3. బ్రతికున్న వారి ఈ కృషి మరియు సిఫారసు అలాగే వారి బహుకరణ మరియు ఈసాలే సవాబ్ యొక్క లాభము మృతునికి కలుగుతుంది.

మరి వ అల్ లైస లిల్ ఇన్‌సాని ఇల్లా మా సఆ (అన్న ఖుర్ఆన్ వచనము) ద్వారా మనిషికి తన కృషి ద్వారా తప్ప ఇక దేనివల్లనూ లాభము కలుగదని మోతజిలా మరియు వారి అనుచరులకు కలిగిన అపోహ ఏదైతే ఉందో దాని బుత్‌లాన్ సూర్యుడికన్నా స్పష్టమైనది. వివరాలు షారిహీన్, ముతకల్లిమీన్‌ల పుస్తకాలలో చూడవచ్చు. ఇమామ్ కుర్తుబీ లాంటి గొప్ప ముఫస్సిర్ ఈ ఆయతు క్రింద వ్రాసిన వివరణను ఇక్కడ ప్రస్తావిస్తే సామాన్య ప్రజల కోసం అదే సరిపోతుందని మేము భావిస్తున్నాము. ఒక వివేకవంతుడికి, న్యాయస్థుడికి ఇదే చాలు.

రబీ ఇబ్నె అనస్ ఈ వచనములో "మానవుడు" అంటే కాఫిర్ అన్న అర్థం తీసుకున్నారు. మరియు ఇలా అన్నారు: ఒక మోమిన్ (విశ్వాసి)కి అతడి కృషి అలాగే అతడి కొరకు పరులు చేసే కృషి కూడా లాభాన్నిస్తుంది. నా అభిప్రాయము ఏమిటంటే ఎన్నో హదీసులు రబీ ఇబ్నె అనస్ మాటను సమర్థిస్తున్నాయి. అదేమిటంటే మోమిన్‌కు పరులు చేసిన సదాచరణ యొక్క పుణ్యము చేరుతుంది.

(తఫ్‌సీరే కుర్తుబీ)

పై వివరణ ద్వారా న్యాయా ప్రియులైన ముస్లింలకు అహ్లే సున్నత్ వల్ జమాఅత్ వారి నిర్వివాద విశ్వాసము ఈసాలే సవాబ్ విషయంలో వారు కోరుకున్న సంతృప్తి కలిగి ఉంటుందని, ఇక ఎటువంటి సంకోచము ఉండదని ఆశిస్తున్నాము. ఇక ఎవరైతే మొండి పట్టుదల, దురభిమానము నే తమ అభిరుచిగా చేసుకొని ఉన్నారో వారికి ఏ ఆధారమూ సరిపోదు. ఇటువంటి వారు మా సంబోధితులు కూడా కాదు.

అల్లాహ్ తఆలా ముస్లింలందరినీ సలఫ్ సాలిహీన్ యొక్క అడుగు జాడల్లో నడుస్తూ తమ వరిణామాన్ని చక్కబెట్టుకునే భాగ్యాన్ని ప్రసాదించుగాక. ఆమీన్...

మీ సలహాలు, సందేహాలు,
ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

దర్సే ఖుర్‌ఆన్

01

సూరె ఎ నూర్

షురూ అల్లాహ్ కే నామ్ సే జో బడా మెహెర్బాన్ ఔర్ నిహాయత్ రహమ్ కర్నే వాలా హై.

వన్‌కిహుల్ అయామా మిన్‌కుమ్ వస్సాలిహీన మిన్ ఇబాదికుమ్ వ ఇమాఇకుమ్ ఇయ్ యకూనూ ఫుకరాఅ యుగ్‌నిహిముల్లాహు మిన్ ఫజ్‌లిహీ వల్లాహు వాసిఉన్ అలీమ్

తుమ్మే సే జో మర్ద్ ఔరత్ బే నికాహ్ కే హెూఁ ఉన్ కా నికాహ్ కర్దో. ఔర్ అప్నే నేక్‌బఖ్త్ గులామ్ ఔర్ లౌండియోఁ కా భీ. అగర్ వో ముఫ్లిస్ భీ హెూంగే తో అల్లాహ్ తఆలా ఉన్హేఁ అప్నే ఫజ్ల్ సే గనీ బనాదేగా. అల్లాహ్ తఆలా కుషాదగీ వాలా ఔర్ ఇల్మ్ వాలా హై.

వల్ యస్‌తఅ్‌ఫిఫిల్లజీన లాయజిదూన నికాహన్ హత్తా యుగ్‌నియహుముల్లాహు మిన్ ఫజ్‌లిహీ వల్లజీన యబ్‌తగూనల్ కితాబ మిమ్మా మలకత్ ఐమానుకుమ్ ఫకాతిబూహుమ్ ఇన్ అలిమ్‌తుమ్ ఫీహిమ్ ఖైరవ్ వఆతూహుమ్ మిమ్ మాలిల్లాజీ ఆతాకుమ్ వలా తుక్రిహూ ఫతయాతికుమ్ అలల్ బిగాఇ ఇన్ అరద్‌న తహస్సునల్ లితబ్‌తగూ అరజల్ హయాతిద్ దునియా వ మయ్ యుక్రిహ్‌హున్న ఫిన్నల్లాహ మిమ్ బాది ఇక్రాహిహిన్న గఫూరుర్ రహీమ్

ఔర్ ఉన్ లోగోఁ కో పాక్ దామన్ రెహ్నే చాహియే జో అప్నా నికాహ్ కర్నే కా మక్‌దూర్ నహీ రఖ్తే. యహాఁ తక్కే అల్లాహ్ తఆలా ఉన్హేఁ అప్నే ఫజ్ల్ సే మాల్‌దార్ బనాదే. తుమ్‌హారే గులామోఁ మే సే జో కోయీ కుఛ్ తుమ్హేఁ దే కర్ ఆజాదీ కీ తెహ్‌రీర్ కరానీ చాహే తో తుమ్ ఐసీ తెహ్‌రీర్ ఉన్హేఁ కర్దియా కరో అగర్ తుమ్ ఉన్మే కోయీ భలాయీ నజర్ ఆతీ హెూ. ఔర్ అల్లాహ్ నే జో మాల్ తుమ్హేఁ దేరఖ్ఖా హై ఉస్మే సే ఉన్హేఁ భీ దో. తుమ్‌హారీ జో లౌండియాఁ పాక్‌దామన్ రెహ్నా చాహ్తీ హైఁ ఉన్హేఁ దునియా కీ జిందగీ కే ఫాయిదే కీ గరజ్ సే బద్‌కారీ పర్ మజ్‌బూర్ నా కరో. ఔర్ జో ఉన్హేఁ మజ్‌బూర్ కర్దే తో అల్లాహ్ తఆలా ఉన్ పర్ జబర్ కే బాద్ బఖ్ష్ దేనే వాలా ఔర్ మెహెర్బానీ కర్నే వాలా హై.

తుమ్మే సే జో మర్ద్ ఔరత్ బే నికాహ్ కే హెూఁ ఉన్ కా నికాహ్ కర్దో.

"అయామా" అయ్యుమ్ కీ జమా హై. అయ్యుమ్ ఐసీ ఔరత్ కో కహా జాతా హై జిస్కా ఖావింద్ నా హెూ. జిస్మే కువారీ, బేవాహ్ ఔర్ ముతల్లఖా తీనోఁ ఆజాతీ హైఁ. ఔర్ ఐసే మర్ద్ కో భీ అయ్యుమ్ కెహ్తే హైఁ జిస్కీ బీవీ నా హెూ. ఆయత్ మే ఖితాబ్ ఔలియా సే హై కే నికాహ్ కర్దో. యే

నహీ ఫర్మాయా కే నికాహ్ కర్లో. కే ముఖాతబ్ నికాహ్ కర్నే వాలే మర్దో ఔరత్ హైూతే. ఇస్సే మాలూమ్ హువా కే ఔరత్ వలీ కీ ఇజాజత్ ఔర్ రజామందీ కే బగైర్ అజ్ఖుద్ అప్నా నికాహ్ నా కేఁ. జిస్కీ తాయీద్ అహాదీస్ సే భీ హైూతీ హై. ఇసీ తరహ్ అమ్ర్ కే సీగే సే బాజ్ నే ఇస్తెదీలాల్ కియా హై కే నికాహ్ కర్నా వాజిబ్ హై. జబ్కే బాజ్ నే ఉసే మబాహ్ ఔర్ బాజ్ నే ముస్తహబ్ ఖరార్ దియా హై. తాహమ్ ఇస్తెతాఅత్ రఖ్నే వాలే కేలియే యే సున్నతే ముఅక్కదహ్ బల్కే బాజ్ హాలాత్ మే వాజిబ్ హై. ఔర్ ఇస్సే ఏరాజ్ సఖ్త్ వయీద్ కా బాయిస్ హై. నబి ఎ కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కా ఫర్మాన్ హై

"వ మన్ రగిబ అన్ సున్నతీ ఫలైస మిన్నీ"

జిస్నే మేరీ సున్నత్ సే ఏరాజ్ కియా వో ముఝ్ మే సే నహీ".

(బుఖారీ; ముస్లిం)

ఔర్ అప్నే నేక్బఖ్త్ గులామ్ ఔర్ లౌండియోఁ కా భీ...

యహా సాలిహియ్యత్ (నేక్బక్తీ) సే ముఆద్ ఈమాన్ హై. ఇస్మే ఇఖ్తెలాఫ్ హై కే మాలిక్ అప్నే గులామ్ ఔర్ లౌండియోఁ కో నికాహ్ కర్నే పర్ మజ్బూర్ కర్సక్తే హైఁ యా నహీ? బాజ్ ఇక్రాహ్ కే కాయిల్ హైఁ బాజ్ నహీ. తాహమ్ అందేష ఎ జరర్ కీ సూరత్ మే షరఅన్ మజ్బూర్ కర్నా జాయిజ్ హై.

(ఐసరుత్తఫాసీర్)

అగర్ వో ముఫ్లిస్ భీ హైూంగే తో అల్లాహ్ తఆలా ఉన్హేఁ అప్నే ఫజ్ల్ సే గనీ బనాదేగా...

యానీ మెహెజ్ గుర్బత్ ఔర్ తంగ్దస్తీ నికాహ్ మే మానెత్ నహీ హైూనా చాహియే. ముమ్కిన్ హై నికాహ్ కే బాద్ అల్లాహ్ ఉన్కీ తంగ్ దస్తీ కో అప్నే ఫజ్ల్ సే వుస్అత్ వ ఫరాఖీ మే బదల్ దే. హదీస్ మే ఆతా హై

"తీన్ షఖ్స్ హైఁ జిన్ కీ అల్లాహ్ జరూర్ మదద్ ఫర్మాతా హై. నికాహ్ కర్నే వాలా జో పాక్దామనీ కీ నియ్యత్ సే నికాహ్ కర్తా హై. ముకాతబ్ గులామ్ జో అదాయిగీ కీ నియ్యత్ రఖ్తా హై. ఔర్ అల్లాహ్ కీ రాహ్ మే జిహాద్ కర్నే వాలా.

(తిర్మిజీ)

ఔర్ ఉన్ లోగోఁ కో పాక్ దామన్ రెహ్నే చాహియే జో అప్నా నికాహ్ కర్నే కా మక్దూర్ నహీ రఖ్తే...

హదీస్ మే పాక్దామనీ కేలియే జబ్ తక్ షాదీ కీ ఇస్తెతాఅత్ హాసిల్ నా హైూజాయే నఫిలీ రోజే రఖ్నే కీ తాకీద్ కీ గయీ హై. ఫర్మాయా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే:

"అయ్ నౌజవానోఁ కీ జమాఅత్ ! తుమ్మే సే జో షాదీ కీ తాఖత్ రఖ్తా హై ఉసే (అప్నే వఖ్త్ పర్) షాదీ కర్లేనీ చాహియే. ఇస్లియే కే ఉస్సే ఆంఖోఁ ఔర్ షరమ్ గాహ్ కీ హిఫాజత్ హైూజాతీ హై. ఔర్ జో షాదీ కీ తాఖత్ నహీ రఖ్తా ఉసే చాహియే కే వో (క్రసెరత్ సే నఫిలీ) రోజే రఖ్ే. రోజే ఉస్కీ జిన్సీ ఖ్వాహిష్ కో కాబూ మే రఖ్ేంగే.

(బుఖారీ; ముస్లిం)

తుమ్హారే గులామోఁ మే సే జో కోయీ కుఛ్ తుమ్హే దే కర్ ఆజాదీ కే తెహ్లీర్ కరానీ చాహే...

ముకాతబ్ ఉస్ గులామ్ కో కహా జాతా హై జో అప్నే మాలిక్ సే ముఆహదా కర్లేతా హై కే మైఁ ఇత్నీ రకమ్ జమా కర్కే అదా కర్దూంగా తో ఆజాదీ కా ముస్తహిఖ్ హైూజావూంగా. "భలాయీ నజర్ ఆనే" కా మత్లబ్ యే హై కే ఉస్కే సిద్ఖ్ వ అమానత్ పర్ తుమ్హే యకీన్ హైూ. యా కిసీ హిర్ఫతో సనఅత్ సే వో ఆగాహీ రఖ్తా హైూ.

తాకే వో మెహ్‌నత్ కర్కే కమాయే ఔర్ రకమ్ అదా కర్దే. ఇస్లాం నే చూంకే జ్యాదా సే జ్యాదా గులామీ కీ హౌస్లా షికినీ కీ పాలసీ అప్నాయీ థీ ఇస్‌లియే యహాఁ భీ మాలికోఁ కో తాకీద్ కీగయీ కే ముకాతబత్ కే ఖ్వాహిష్‌మంద్ గులామోఁ సే ముఆహదా కర్నే మే తఅమ్ముల్ నా కరో. బషర్తే కే తుమ్హే ఉన్ కే అందర్ ఐసీ బాత్ మాలూమ్ హెూ కే జిస్సే తుమ్‌హారీ రకమ్ కీ అదాయిగీ భీ ముమ్‌కిన్ హెూ. బాజ్ ఉలమా కే నజ్‌దీక్ యే అమ్ర్ వుజూబ్ కేలియే ఔర్ బాజ్ కే నజ్‌దీక్ ఇస్తెహ్‌బాబ్ కేలియే హై.

ఔర్ అల్లాహ్ నే జో మాల్ తుమ్హే దేరఖ్ఖా హై ఉస్సే సే ఉన్హే భ దో...

ఇస్కా మత్లబ్ హై కే గులామీ సే ఆజాదీ హాసిల్ కర్నే కేలియే ఉస్నే జో ముఆహదా కియా హై ఔర్ అబ్ వో రకమ్ కా జరూరత్ మంద్ హై తాకే ముఆహదే కే ముతాబిఖ్ వో రకమ్ అదా కర్దే, తో తుమ్ భీ ఉస్కే సాథ్ మాలీ తఆవున్ కరో, అగర్ అల్లాహ్ నే తుమ్హే సాహిబే సాహిబే హైసియత్ బనాయా హై. చునాన్‌చే అల్లాహ్ తఆలా నే జకాత్ కే జో మసారిఫ్ సమానియా సూర ఎ అత్ తౌబహ్ కీ 60 వీ ఆయత్ మే బయాన్ ఫర్మాయే హైఁ ఉన్మే ఏక్ వఫిర్ రికాబ్ భీ హై జిస్కే మానా హైఁ "గర్దనేఁ ఆజాద్ కర్నే మే". యానీ గులామోఁ కీ ఆజాదీ పర్ భీ జకాత్ కీ రఖమ్ ఖర్చ్ కీ జాసక్తీ హై.

తుమ్‌హారీ జో లౌండియాఁ పాక్‌దామన్ రెహ్నా చాహ్తీ హైఁ ఉన్హే దునియా కే జిందగీ కే ఫాయిదే కే గరజ్ సే బద్‌కారీ పర్ మజ్‌బూర్ నా కరో...

జమాన ఎ జాహిలియ్యత్ మే లోగ్ మెహెజ్ దున్యవీ మాల్ కేలియే అప్నీ లౌండియోఁ కో బద్‌కారీ పర్ మజ్‌బూర్ కర్తే థే. చునాన్‌చే ఖ్వాహీ నా ఖ్వాహీ ఉన్హే యే దాగే జిల్లత్ బర్‌దాష్త్ కర్నా పడ్‌తా థా. అల్లాహ్ తఆలా నే ముసల్మానోఁ కో ఐసా కర్నే సే మనా ఫర్మాదియా. "ఇన్ అరద్‌న" (అగర్ వో చాహేఁ) గాలిబే అహ్వాల్ కే ఏతెబార్ సే హై. వర్నా మఖ్‌సద్ యే నహీ హై కే అగర్ వో బద్‌కారీ కో పసంద్ కరేఁ తో ఫిర్ తుమ్ ఉన్ సే యే కామ్ కర్వాలియా కరో. బల్కే హుకుమ్ దేనా యే మఖ్‌సూద్ హై కే లోండియోఁ సే దునియా కే థోడే సే మాల్ కేలియే యే కామ్ మత్ కర్వావో. ఇస్‌లియే కే ఇస్ తరహ్ కీ కమాయీ హీ హరామ్ హై. జైసా కే హదీస్ మే వారిద్ హై.

ఔర్ జో ఉన్హేఁ మజ్‌బూర్ కర్దే తో అల్లాహ్ తఆలా ఉన్ పర్ జబర్ కే బాద్ బఖ్‌ష్ దేనే వాలా ఔర్ మెహెర్బానీ కర్నే వాలా హై...

యానీ లౌండియోఁ సే జబరన్ బేహయాయీ కా కామ్ కర్వాయా జాయేగా తో గునహ్‌గార్ మాలిక్ హెూగా యానీ జబర్ కర్నే వాలా. నా కే లౌండీ జో కే మజ్‌బూర్ హై. హదీస్ మే ఆతా హై

"మేరీ ఉమ్మత్ సే ఖతా, నిసియాన్ ఔర్ ఐసే కామ్ జో జబర్ సే కరాయే గయే హెూఁ మఆఫ్ హైఁ.

(ఇబ్నె మాజహ్)

అప్నే మష్‌వరే, సువాలాత్ ఔర్ షికాయాత్ ఇస్ పతే పర్ ఇర్సాల్ కరేఁ

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

దర్సే హదీస్

02

కేనాఅత్ వ ఇస్తెగ్నా

జిన్ అఖ్లాఖ్ కి వజహ్ సే ఇన్సాన్ అల్లాహ్ తఆలా కా మెహ్బూబ్ ఔర్ ఇస్ దునియా మే భీ బొహొత్ బులంద్ హొజాతా హై ఔర్ దిల్ కి బేచైనీ ఔర్ కుధన్ కే సఖ్త్ అజాబ్ సే భీ ఉస్కో నజాత్ మిల్జాతీ హై, ఉన్మే సే ఏక్ కనాఅత్ ఔర్ ఇస్తెగ్నా భీ హై; జిస్కా మత్లబ్ యే హై కే బందే కో జో కుఛ్ మిలే ఉస్ పర్ వో రాజీ ఔర్ మత్మయిన్ హొజాయే ఔర్ జ్యాదా కీ హిర్స్ ఔర్ లాలచ్ నా కరే. అల్లాహ్ తఆలా అప్నే జిస్ బందే కో కనాఅత్ కి యే దొలత్ అతా ఫర్మాయే బిలా షుబహ్ ఉస్కో బడీ దొలత్ అతా హుయీ ఔర్ బడీ నేమత్ సే నవాజా గయా. ఇస్కే బారే మే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కే చంద్ ఇర్షాదాత్ జైల్ మే పఢియే:

హాజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అమ్ర్ ఇబ్నుల్ ఆస్ రజియల్లాహు అన్హు సే రివాయత్ హై, కే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఫర్మాయా కామియాబ్ ఔర్ బామురాద్ హువా వో బందా జిస్కో ఇస్లామ్ కి హఖీఖత్ నసీబ్ హుయీ. ఔర్ ఉస్కో రోజీ భీ బఖదరే జరూరత్ మిలీ. ఔర్ అల్లాహ్ తఆలా నే ఉస్కో ఇత్మీ థోడీ సీ రోజీ పర్ కనాఅత్ కర్నే వాలా బనాదియా.

(ముస్లిం)

తష్రీహ్:

బేషక్ జిస్ బందే కో ఈమాన్ కీ దొలత్ నసీబ్ హొ ఔర్ సాథ్ హీ ఇస్ దునియా మే గుజారే కేలియే కుఛ్ జరూరీ సామాన్ భీ ఔర్ ఫిర్ అల్లాహ్ తఆలా ఉస్కే దిల్ మ్ ఇత్మినాన్ ఔర్ సుకూన్ నసీబ్ ఫర్మాయా తో ఉస్కి జిందగీ బడీ ముబారక్ ఔర్ బడీ ఖుష్గవార్ హై ఔర్ ఉస్ పర్ అల్లాహ్ తఆలా కా బడా ఫజ్ల్ ఔర్ ఎహ్సాన్ హై. యే దిల్ కా ఇత్మినాన్ ఔర్ సుకూన్ వో దొలత్ హై జిస్సే ఫకీర్ కీ జిందగీ బాద్షాహ్ కి జిందగీ సే భీ జ్యాదా మజేదార్ ఔర్ ఖుష్గవార్ బన్జాతీ హై.

ఆద్మీ కే పాస్ అగర్ దొలత్ హీ దొలత్ హొ ఔర్ ఉస్కే దిల్ మే అభీ భీ హిర్స్ బాఖీ హొ జిస్సే వో ఔర్ దొలత్ కమానే ఔర్ జమానే కీ ఫిక్ర్ మే లగా హొ తో ఉసే కభీ దిల్ కా సుకూన్ నసీబ్ నహి హొగా. ఔర్ వో దిల్ కా ఫఖీర్ హీ రహేగా. ఇస్కే బర్ ఖిలాఫ్ అగర్ కిసీ ఆద్మీ కే పాస్ సిర్ఫ్ జీనే కేలియే థోడా సా సామాన్ హొ, ఔర్ వో ఉస్ పర్ ఇత్మినాన్ ఔర్ ఖుష్ హొ తో గరీబీ కే బావజూద్ వో దిల్ కా మాల్దార్ ఔర్ దొలత్మంద్ రహేగా. ఉస్కి జిందగీ బడే ఇత్మినాన్ ఔర్ ఖుషీ కీ జిందగీ హొగీ. ఇస్ హఖీఖత్ కో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఏక్ దూస్రీ హదీస్ మీ ఇస్ తరహ్ బయాన్ ఫర్మాయా:

హాజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు సే రివాయత్ హై కే రసూలుల్లాహ్

సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఇర్షాద్ ఫర్మాయా: దౌలత్‌మంది మాల్ ఔర్ సామాన్ సే హాసిల్ నహీ హోతీ, బల్కే అసల్ దౌలత్‌మంది దిల్ కి బేనియాజీ హై .

(బుఖారీ)

ఔర్ ఇస్సే భీ జ్యాదా వజాహత్ ఔర్ తఫ్సీల్ కే సాథ్ యహీ హఖీఖత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఏక్ మర్తబా హజ్రత్ అబూజర్ గిఫారీ రజియల్లాహు అన్హు కో ఇస్ తరహ్ సంఝాయా:

హజ్రత్ అబూజర్ గిఫారీ రజియల్లాహు అన్హు సే రివాయత్ హై కే రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఏక్ దిన్ ముఝ్ సే ఇర్షాద్ ఫర్మాయా: అబూజర్ ! క్యా తుమ్ యే సమఝ్‌తే హో కే మాల్ జ్యాదా హోనే కా నామ్ మాల్‌దారీ హై? మైఁ నే అర్జ్‌కియా హాఁ యా రసూలల్లాహ్ ! (ఐసా హీ సమజ్‌తా హూఁ) ఫిర్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఫర్మాయా: క్యా తుమ్ యే సమఝ్‌తే హో కే మాల్ కమ్ హోనే కా నామ్ ఫఖీర *ఔర్ గరీబీ* హై? మైఁ నే అర్జ్‌కియా హాఁ యా రసూలల్లాహ్ ! (ఐసా హీ సమఝ్‌తా హూఁ) యే బాత్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ముఝ్ సే తీన్ మర్తబా కహా. ఉస్కే బాద్ ఇర్షాద్ ఫర్మాయా "అస్లీ దౌలత్‌మంది దిల్ కే అందర్ హోతీ హై. ఔర్ అస్లీ ఫఖీరీ భీ దిల్ కీ మే హోతీ హై".

(తబ్రానీ)

తష్‌రీహ్:

హఖీఖత్ యహీ హై కే అమీరీ ఔర్ గరీబీ, ఖుష్‌హాలీ ఔర్ బద్‌హాలీ కా తాల్లుఖ్ రుపియే, పైసే సే జ్యాదా ఆద్మీ కే దిల్ సే హై. అగర్ దిల్ గనీ ఔర్ బేనియాజ్ హై తో ఆద్మీ ఖుష్ హాల్ హై ఔర్ అగర్ దిల్ హిర్స్ కా షికార్ హై తో దౌలత్ కే ఢేర్ కే బావజూద్ ఖుష్‌హాలీ సే దూర్ ఔర్ దిల్ కా పరేషాన్ ఔర్ మొహ్‌తాజ్ హై. షేఖ్ సాదీ రహ్మతుల్లాహి అలైహ్ కా కెహ్‌నా హై:

తవంగరీ బదిలస్త్ నా బమాల్

(యానీ మాల్‌దారీ దిల్ సే హోతీ హై నా కే మాల్ సే)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు సే రివాయత్ హై కే అన్‌సార్ మే సే కుఛ్ లోగోఁ నే రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ్ సే ఏక్ దఫా కుఛ్ మాంగా, ఆప్ నే ఉన్కో దేదియా. (లేకిన్ ఉన్కీ మాంగ్ ఖతమ్ నహీ హుయీ) ఔర్ ఉన్‌హోనే ఫిర్ సే మాంగా. ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఉన్కో ఫిర్ సే దియా. యహాఁ తక్ కే ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కే పాస్ జో కుఛ్ థా వో సబ్ ఖతమ్ హోగయా. ఔర్ కుఛ్ భీ బాఖీ నా రహా. ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఉన్ అన్‌సారియోఁ సే ఫర్మాయా: "సునో ! జో మాల్ ఔర్ దౌలత్ భీ మేరే పాస్ హోగా ఔర్ కహీ సే ఆయేగా మైఁ ఉస్కో తుమ్ సే బచాకర్ నహీ రఖ్‌ఖూంగా. మేరే పాస్ జమా నహీ కరూంగా. (బల్కే తుమ్ కో దేతా రహూంగా. లేకిన్ యే బాత్ ఖూబ్ సమఝ్‌లో ఇస్ తరహ్ మాంగ్ మాంగ్ కర్ హాసిల్ కర్నే సే ఖుష్‌హాలీ హాసిల్ నహీ హోగీ. బల్కే అల్లాహ్ తఆలా కా ఖానూన్ యే హై కే జో కోయీ ఖుద్ అఫీఫ్ బన్నా చాహ్‌తా హై (యానీ దూస్రోఁ కే సామ్నే హాథ్ ఫైలానే సే అప్నే కో బచానా చాహ్‌తా హై తో అల్లాహ్ తఆలా ఉస్కీ మదద్ ఫర్మాతా హై, ఔర్ దూస్రోఁ సే మాంగ్నే కీ జిల్లత్ సే ఉస్కో బచాదేతా హై. ఔర్ జో కోయీ బందోఁ కే సామ్నే అప్నీ మొహ్‌తాజీ జాహిర్

కర్నే సే బచ్‌నా చాహితా హై (యూనీ అప్నే కో బందోఁ కా మొహ్‌తాజ్ ఔర్ నియాజ్ మంద్ బనానా నహీ చాహితా) తో అల్లాహ్ తఆలా ఉస్కో బందోఁ సే బేనియాజ్ కర్‌దేతా హై. ఔర్ జో కోయీ కిసీ కరీన్ మోఖే పర్ అప్నీ తబీఅత్ కో ముజ్‌బూత్ కర్కే సబర్ కర్నా చాహితా హై తో అల్లాహ్ తఆలా ఉస్కో సబర్ కీ తౌఫీఖ్ దేదేతా హై. (ఔర్ సబర్ కీ ఫాఖీఖత్ ఉస్కో నసీబ్ హొజాతీ హై) ఔర్ కిసీ బందే కో భీ సబర్ సే జ్యాదా బడీ కోయీ నేమత్ నహీ బీగయీ.

(అబూదావూద్)

తష్‌రీహ్:

